

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## మీ బోధనా విధానం భేష్

- ఉపాధ్యాయురాలికి మంత్రి లోకేష్ అభినందనలు

2




# అంధ మహిళలు అదరహో!


### తొలి ఉమెన్ బ్లైండ్ టీ 20 వరల్డ్‌కప్ కైవసం

### 42 పరుగులతో తెలుగమ్మాయి కరుణకూమారి కీలక పాత్ర



కొలంబో: అంధ మహిళల తొలి టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు విశ్వవిజేతగా నిలిచింది. శ్రీలంక రాజధాని కొలంబోలో నేపాల్‌తో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ 5 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని భారత జట్టు 12 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారత వైస్ కెప్టెన్ పూలా సరెన్ (44: 27 బంతుల్లో) రాణించింది. తెలుగమ్మాయి కరుణ కుమారి 42 పరుగులతో కీలకపాత్ర పోషించింది. సెమీస్‌లో ఆసీస్‌ను చిత్తు చేసి ఫైనల్‌కు చేరిన భారత జట్టు.. ఏమాత్రం తడబాటు లేకుండా ఫైనల్ అడ్డంకిని కూడా అధిగమించింది. తొలిసారిగా నిర్వహించిన ఈ టోర్నీలో భారత్‌తోపాటు ఆస్ట్రేలియా, పాకిస్థాన్, శ్రీలంక, యూఏఈ పోటీపడ్డాయి.

### గర్వకారణం: సీఎం చంద్రబాబు




అద్భుతమైన ప్రదర్శనతో మొట్టమొదటి అంధుల మహిళల టీ 20 ప్రపంచ కప్‌ను గెలుచుకున్న భారత జట్టుకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. వారి ధైర్యసాహసాలు, దృఢ సంకల్పం నిజంగా స్ఫూర్తిదాయకం. దేశం తరపున మరిన్ని విజయాలు సాధించి మనందరికీ గర్వకారణంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు.

### చరిత్ర సృష్టించారు: మంత్రి లోకేష్



తొలి అంధ మహిళల టీ 20 ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా చరిత్ర సృష్టించిన భారత జట్టుకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అంతర్జాతీయ వేదికపై దృఢమైన పోరాట పటిమ, ధైర్యంతో రాణించి దేశానికి గర్వించేలా చేసిన భారత అంధ మహిళల జట్టు పోరాటం గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందని కొనియాడారు. అదే సమయంలో గట్టి పోరాటస్ఫూర్తిని ప్రదర్శించిన నేపాల్ జట్టునూ మంత్రి లోకేష్ అభినందించారు.

# దైవం మానుష రూపేణ..!




- భగవంతుని ప్రతిరూపంలా సేవలందించిన సత్యసాయి
- బాబా స్థాపించిన ట్రస్ట్‌తో సేవలకు రూపం
- భారతీయులకు మూలం... వసుధైక కుటుంబం
- సత్యసాయి బోధనలతో దానిని నిలబెట్టుకుందాం
- సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మంత్రి నారా లోకేష్, పలువురు ప్రముఖులు

2

*మన ముందు నడయాడిన దైవం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా ఆయన చూపిన సేవా మార్గాన్ని స్మరించుకుందాం. సమాజ సేవ, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గం, అసాధారణ శక్తులు, సమస్యలకు పరిష్కారంతో సత్యసాయి కోట్ల మంది జీవితాలను ప్రభావితం చేశారు. ప్రపంచానికి సాయి సిద్ధాంతం ద్వారా జ్ఞానాన్ని, సన్మార్గాన్ని చూపించారు. పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి కేంద్రంగా మార్చారు. అందరినీ ప్రేమించు... అందరినీ సేవించు అంటూ... మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఆచరించి..నిరూపించారు. విద్య, వైద్యం, తాగునీరు, మానసిక ప్రశాంతత వంటి కార్యక్రమాలతో కోట్ల మంది జీవితాల్లో మార్పులు తెచ్చారు. ఆ మహనీయుని శతజయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ సత్య సాయికి మరొక్కమారు దివ్యాంజలి ఘటిస్తున్నాను.*

– సీఎం చంద్రబాబు నాయుడు

# అంగరంగ వైభవం!

- భగవాన్ శ్రీసత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్
- ముఖ్య అతిథులుగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు. రేవంత్ రెడ్డి

3



*ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి.. ప్రతి మనిషి జీవిత పరమార్ధం అని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా భక్తులకు శభాకాంక్షలు. ప్రేమతత్వమే మానవత్వం..సమానత్వమే సాయి తత్వం..అని చాటి చెప్పిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పుట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేనూ పుట్టడం పూర్వజన్మ సుకృతం. భగవాన్ శతజయంతి ఉత్సవంలో పాల్గొనడం నా అదృష్టం. విద్య, వైద్య, ప్రజావసరాలు తీరుస్తూ.. సేవాభావమే దైవత్వం అని నిరూపించారు సత్యసాయి. భగవాన్ చూపిన మార్గంలో పయనిస్తూ... ప్రజాసేవకు అంకితమైన కోట్లాదిమంది భక్తులు సత్యసాయి ప్రతిరూపాలు.*

– మంత్రి నారా లోకేష్

## వికసిత్ భారత్ నిర్మాణంలో

# సివిల్ సర్వెంట్స్‌ది కీలకపాత్ర




- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టీకరణ
- నాసిన్ కేంద్రంలో సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్
- ఉప రాష్ట్రపతితో కలిసి పాల్గొన్న మంత్రి నారా లోకేష్

5

# నేనున్నా.. తోడుగా ఉంటా!

- ఆపన్నులకు మంత్రి లోకేష్ భరోసా
- పుట్టపర్తిలో మంత్రి 74వ రోజు ప్రజాదర్బార్
- ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి
- సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని హామీ

6





# దైవం మానుష రూపేణ..!

- భగవంతుని ప్రతిరూపంలా సేవలందించిన సత్యసాయి
- బాబా స్థాపించిన ట్రస్ట్‌తో సేవలకు రూపం
- భారతీయులకు మూలం... వసుధైక కుటుంబం
- సత్యసాయి బోధనలతో దానిని నిలబెట్టుకుందాం
- సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవ సభలో సీఎం చంద్రబాబు
- వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మంత్రి నారా లోకేష్, పలువురు ప్రముఖులు






పుట్టపర్తి (చైతన్యరథం): సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తిమార్గంతో కోట్ల మంది జీవితాలను శ్రీ సత్యసాయి బాబా ప్రభావితం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 86 ఏళ్ల పాటు ఈ పవిత్ర నేలపై తన జీవన ప్రయాణాన్ని సాగించి ఆయన సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించి జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారని కొనియాడారు. సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని ఆదివారం పుట్టపర్తిలో జరిగిన శతజయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు తొలుత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి ఈ పుణ్యభూమిలో ఒక లక్ష్యం కోసం అవతరించారు. 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్ధనలు, కీర్తనలు, భజనలతో దైవ చింతన కలిగిన వ్యక్తిగా వ్యవహరించేవారు. 14 ఏళ్ల వయసులోనే సత్యనారాయణరాజుగా ఉన్న పూర్వపు నామాన్ని వదలుకుని సత్యసాయిగా సాక్షాత్కరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారు. శ్రీ సతస్యాయి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్యానికి నిలయంగా మార్చారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి బాబా. సత్యసాయి శత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రశాంతి నిలయానికి 75 ఏళ్లు**

లవ్ ఆల్, సర్వ్ ఆల్వ్.. హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్ అని సత్యసాయి బోధించారని సీఎం చంద్రబాబు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా సిద్ధాంతాలతో నూతన అధ్యాయం ప్రారంభించారన్నారు. 1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చింది. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. భగవాన్ మనోదర్శనం ద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎవరూ పిలవకున్నా వారంతట వారే వచ్చి బాబా సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పేరు, పదవి ఉన్నా ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో లభిస్తుందని సీఎం చెప్పారు. సత్యసాయి బాబా లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్. శతజయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉంది. ఈ ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి 75 ఏళ్లు. ఆధ్యాత్మిక సంబరాలకు ఈ నిలయం వేదికైంది. భక్తుల బాధలకు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. మానవ సేవే మాధవ సేవగా భావించే బాబా... సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా సేవలు మరింత విస్తరించారు. విద్య నుంచి వైద్యం వరకూ, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ దక్కేలా చేశారు. దేశ విదేశాల్లో ట్రస్టు ద్వారా సేవలందించారు. 102 సత్యసాయి పాఠశాలల్లో 60 వేలమంది విద్యార్థులు చదవుకుంటున్నారు.. వారికి ఉచిత విద్య అందిస్తున్నారు. ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతిరోజూ వైద్య సేవలు అందిస్తున్నారు. దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30 లక్షల మందికి పైగా నీరు అందిస్తున్నారు. చెన్నై డ్రింకింగ్ వాటర్ మోడరైజేషన్‌కు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాలు, 2 వేల కేంద్రాల్లో విస్తరించింది. సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనేజేషన్ 10 జోన్లుగా ప్రపంచ దేశాల్లో సాయి సిద్ధాంతాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోంది. ఇందుకు చాలా గర్వపడుతున్నా... సత్యసాయికి ఈ రోజు 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉన్నారు. బాబా సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నా. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా అందరినీ ఇక్కడికి రప్పించారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

# మీ బోధనా విధానం భేష్

**- ఉపాధ్యాయురాలికి మంత్రి లోకేష్ అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): ఆటపాటలతో అలరిస్తూ విద్యార్థులకు తేలికగా అర్థమయ్యేలా ఇంగ్లీష్, లెక్కల సబ్జెక్టులను బోధిస్తున్న ఉపాధ్యాయురాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు అభినందించారు. అనంతపురం జిల్లా, గుమ్మఘట్ట మండలం, పైదొడ్డి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న బుకెరామిరెడ్డిపల్లి కౌసల్య బోధనా పద్ధతిపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. విద్యార్థులలో ఒకరిగా మారి ఆటపాటలతో అలరిస్తూ.. సామెతలు, సూక్తులతో పాఠాలు బోధిస్తున్న కౌసల్య టీచర్‌కు అభినందనలు తెలిపారు. English made easy, Lets learn with techniques అనే విధానంలో విద్యార్థులకు ఇంగ్లీష్, మ్యాథ్స్ సులువుగా నేర్పించడం ప్రశంసనీయం. సోషల్ మీడియా వేదికగా మీరు చేస్తున్న ఎడ్యుటైన్‌మెంట్ కంటెంట్ చాలా బాగుంది మేడమ్ అని ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ అభినందనలు తెలియజేశారు.





మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో వీఆర్ శ్రీనివాస్, శ్రీలక్ష్మీ శ్యామల కుమారుడు జశ్వంత్, రావెళ్ల సతీష్, హేమసుధా కుమార్తె తారకరాస్య నిశ్చితార్థ వేడుకకు ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. కాబోయే దంపతులు జశ్వంత్, తారక రాస్యలను సీఎం చంద్రబాబు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



## భగవాన్ శ్రీసత్యసాయి బాబా

# శతజయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

### - ముఖ్య అతిథులుగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు






పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. పుట్టపర్తిలోని హిల్ వ్యూ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో పాటు సీఎం చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మందిరం నుంచి స్వర్ణరథంపై సత్యసాయి ప్రతిమను ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు నిర్వాహకులు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహూకరించారు. అంతకుముందు ప్రశాంతి నిలయం సాయి కుల్వంత్ మందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని మంత్రి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సౌమెన్ సేన్, ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గుహనాథన్ నరేందర్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, శ్రీ సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ఛైర్మన్ కె.చక్రవర్తి, శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండ్యాతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

శత జయంతి వేడుకల సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రులు, మంత్రులు ఆసక్తిగా తిలకించారు. సత్యసాయి బాబా ప్రవచనాలైన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా థీమ్‌లతో చిన్నారుల నాట్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

















# కన్నుల పండుగ!

**- సత్యసాయి శత జయంతి వేడుకల్లో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రులు, మంత్రులు వీటిని ఆసక్తిగా తిలకించారు. సత్యసాయి బాబా ప్రవచనాలైన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా థీమ్‌లతో చిన్నారుల నాట్య ప్రదర్శన కన్నుల పండువగా సాగింది.





















## వికసిత్ భారత్ నిర్మాణంలో

# సివిల్ సర్వెంట్స్‌ది కీలకపాత్ర

- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టీకరణ
- నాసిన్ కేంద్రంలో సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్
- ఉప రాష్ట్రపతితో కలిసి పాల్గొన్న మంత్రి నారా లోకేష్



పాలసముద్రం (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్(NACIN) కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వివిధ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీల ఇంటరాక్షన్ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా నాసిన్ కేంద్రానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ నిర్మాణంలో సివిల్ సర్వీసెస్ అధికారులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. జీఎస్టీ.. భారత పరోక్ష పన్నుల వ్యవస్థను సరళీకరించిన చరిత్రాత్మక సంస్కరణ. పన్ను ఎగవేతదారులను అరికట్టాలి. సమాజ ప్రయోజనాల కోసం రూపొందించిన చట్టాలు కచ్చితంగా అమలు కావాలి. వ్యక్తిగత ప్రతిభ కంటే.. బృంద ప్రతిభ లక్ష్యంగా పెట్టుకోవాలి. సామర్థ్యం పెంపునకు iGOT కర్మయోగి ప్లాట్ ఫాం అద్భుతమైన వేదిక అని అన్నారు. పాలసముద్రంలో నూతనంగా నిర్మించిన NACIN ప్రాంగణాన్ని 2024లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ.. భారతదేశ కస్టమ్స్, జీఎస్టీ పరిపాలనకు, సామర్థ్య నిర్మాణానికి కేంద్రంగా చీూజ×చీ ఒక ప్రముఖ సంస్థగా అవతరించిందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనిక నాయకత్వం భారతదేశాన్ని బలమైన, వికసిత్, ఆత్మనిర్భర్ భారత్‌గా మార్చడానికి పునాది వేసిందని ఆయన అన్నారు. ప్రపంచం వేగంగా మారుతోందని, సాంకేతికత ప్రతిరోజూ అభివృద్ధి చెందుతోందని, అందువల్ల అధికారులు కొత్త అవసరాలను తీర్చడానికి నైపుణ్యం పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి కార్యదర్శి అమిత్ ఖరే, నాసిన్ కేంద్రం డైరెక్టర్ జనరల్  డాక్టర్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.




















చైతన్యరథం

# నేనున్నా.. తోడుగా ఉంటా!

- ఆపన్నులకు మంత్రి లోకేష్ భరోసా
- పుట్టపర్తిలో మంత్రి 74వ రోజు ప్రజాదర్బార్
- ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి
- సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని హామీ




పుట్టపర్తి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టపర్తిలోని తన క్యాంప్ సైట్‌లో ఆదివారం ఉదయం 74వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్‌ను కలిసేందుకు సామాన్య ప్రజలు, టీడీపీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్... ఆయా సమస్యలపై వారి నుంచి వినతులు స్వీకరించారు. వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రోద్బలంతో తనపై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి అక్రమ కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం మలకవేముల గ్రామానికి చెందిన డి.లోకేష్ విజ్ఞప్తి చేశారు.

భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్న తాను.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నానని, సాయం అందించి అండగా నిలవాలని బుక్కపట్నంకు చెందిన గాజుల రామాంజనేయులు విన్నవించారు. సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి గ్రామంలో తాను కొనుగోలు చేసిన రెండున్నర సెంట్ల ఇంటి స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో హనుమంతరెడ్డి ఆక్రమించారని, విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని ముదిగుబ్బ మండలం మాకర్లకుంటపల్లికి చెందిన టి.నాగభూషణం విజ్ఞప్తి చేశారు. ఎంఏ బీఈడీ చదివిన తనకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ఎండోమెంట్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని పుట్టపర్తికి చెందిన ఎన్.జయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.















చైతన్యరథం

## దేవాదాయ శాఖలో ప్రక్షాళన

# ఆలయాల అభివృద్ధికి శ్రీకారం

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**- పెంచలకోనలో అభివృద్ధి పనుల ప్రారంభం**




పెంచలకోన/నెల్లూరు (చైతన్యరథం): వెంకటగిరి నియోజక వర్గంలోని పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యేతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు ప్రధాన ఆలయాల పునర్నిర్మాణం జరగాలని గత బ్రహ్మోత్సవాల్లోనే అనుకున్నా మని అప్పుడు చెప్పిన విధంగానే ఇప్పుడు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంతో ఇష్టమైన క్షేత్రం అని, పవిత్రంగా భావించే ఈ ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు స్థానిక ఎమ్మెల్యే అయిన రామకృష్ణ తో కలిసి ఆలయ అభివృద్ధి పనులు నేడు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి ఆలయం గతంలో చాలా చిన్నగా ఉండేదని కొంత భూమి అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉన్నందున అభివృద్ధి పనులు ప్రారంభం కావడానికి కొంత ఆల స్యం అయిందని తెలిపారు. ఆలయ పూర్వపు చైర్మన్ తిరుపా ల్‌రెడ్డి గతంలో అటవీశాఖ అధికారులతో మాట్లాడి సర్వే చేయిం చి తిరిగి ఆలయ భూమి ఆలయానికి తీసుకువచ్చారన్నారు. ఈ రోజు ఈ కార్యక్రమం ప్రారంభంలో దేవాదాయ శాఖ సిబ్బంది ఇచ్చిన అంచనా రూ.6.50 కోట్ల సీజీఎఫ్, ఆలయ నిధులు మొత్తం కలిపి పునర్నిర్మాణ పనులు మొదలుపెట్టామన్నారు. ఈ గొప్ప కార్యక్రమంలో దేవతలందరూ వరుణ దేవుడి ద్వారా వర్షా న్ని కురిపించి ఆశీస్సులు తెలిపారన్నారు. వెంకటగిరి నియో జకవర్గంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామ న్నారు. ఇటీవలే వెంకటగిరి పోలేరమ్మ జాతరలో ధ్యాన మంది రానికి శంకుస్థాపన చేసి నిధులు ఇచ్చామని, అలాగే ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ సూచనల మేరకు దేవాదాయ శాఖలో ప్రక్షాళన మొదలైందని తెలిపారు. మరోపక్క ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి దేవాదాయ శాఖ పనిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కొత్తగా 141 దేవాలయాలకు ధూపదీప నైవేద్యాలు పథకం కింద నెలకు రూ.10 వేలు ఇస్తూ ఆలయా లకు మరింత శోభ తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈ ఒక్క సంవత్సరమే 58 ఆలయాల నిర్మాణానికి అభివృద్ధికి రూ.118.50 కోట్లు విడుదల చేశామన్నారు. వెంకటగిరి నియో జకవర్గంలో అమ్మ వారి ఆలయ ముఖమండపం నిర్మాణానికి రూ.15 లక్షలు, అలాగే సైదయ్యవుంటలోని శ్రీరామ ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయం రూ.40 లక్షలు, పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ.6.50 కోట్లు కేటాయించిన ట్లు తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా దేవాదాయ శాఖ ఆలయాలఅభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు.

# మైనింగ్ రంగాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**- గత ఐదేళ్లూ వైసీపీ ప్రభుత్వం దానిని నాశనం చేసింది**

**- క్రిటికల్ మినరల్స్ కోసం ప్రత్యేక పాలసీ తీసుకొస్తాం**

**- సీఐఐ సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు**

**- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**- ప్రకాశం జిల్లా మైనింగ్ కార్యాలయానికి శంకుస్థాపన**




ఒంగోలు (చైతన్యరథం): మైనింగ్ రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఒంగో లులో ప్రకాశం జిల్లా మైనింగ్ కార్యాలయం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనింగ్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేసే దశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సుమారు 20 సెంట్ల స్థలంలో రూ.2.14 కోట్ల వ్యవంతో భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. గత ఐదేళ్ల రాష్ట్రంలో మైనింగ్ రంగాన్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడు. బెదిరించి భయపెట్టి నిట్ట నిలువునా దోచుకున్నాడు. క్వారీ యజమానులను, ఫ్యాక్టరీ యజమానులను బెదిరించి కప్పం కట్టించుకున్నాడు. ఫలితంగా రాష్ట్రంలో మైనింగ్ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తమైంది. కూటమి అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా మైనింగ్ పాలసీని అమలు చేస్తున్నాం. ఇప్పటికే ఉచిత ఇసుకతో పేదలకు అండగా నిలిచాము. బీచ్ శాండ్ సహా క్రిటికల్ మినరల్స్ విషయంలో ప్రత్యేక పాలసీ తీసుకొస్తున్నాం. రాష్ట్ర మైనింగ్ రంగాన్ని దేశానికి ఆదర్శవంతంగా మార్చబో తున్నాం. విశాఖలో నిర్వహించిన పారిశ్రామికవేత్తల సదస్సులో రెండు రోజుల్లోనే 13 లక్షల కోట్ల పెట్టుబడి వచ్చాయి. అది కూట మి ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకం. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు నారా లోకేష్ కృషి ఫలితంగానే రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం నెలకొంది. గత ఐదేళ్ల కమిషన్ల కోసం పెట్టుబడులని తరిమేస్తే నేడు కాళ్లకు చక్రాల కట్టుకుని తిరిగి మరి పెట్టుబడులు సాధిస్తున్నాం. గత ఐదేళ్లలో సుమారు 10 లక్షల కోట్ల పెట్టుబడులను తరిమేశారు. ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థ ఏపీలో సుమారు రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టి దానికి ముందుకొచ్చిందంటే అది చంద్రబాబు బ్రాండ్. పెట్టుబడులను ఆకర్షించడం కోసం 25 పాలసీలు తీసుకొచ్చాం. చట్టాల్లో మార్పులు చేసి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పారిశ్రామిక వేత్తలకు అనుకూ లమైన వాతావరణం కల్పిస్తున్నాం. ప్రకాశం జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీకి ఉన్న అవకాశాలపై కూడా ప్రత్యేక చర్యలు చేపట్టబోతు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాం జనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి.ఎన్.విజయ్‌కుమార్, ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

## పడవ ప్రమాదంలో ముగ్గురి గల్లంతు దురదృష్టకరం

**- వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**- మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



అమరావతి (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లాలో రైవాడ జలాశయంలో జరిగిన పడవ ప్రమాదంపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం జంఝా వతి రబ్బరు డ్యాంలో నాటు పడవ బోల్తా పడిన ఘటనలో ముగ్గు రు గల్లంతు అయ్యారు. ఆదివారం కావడంతో బంధువులతో కలిసి రబ్బరు డ్యాం వద్ద యువకులు ఈతకు వెళ్లగా ఈ ఘటన చోటుచేసుకుంది.

డ్యాంలో పడిన అబ్బాయిని కాపాడే ప్రయత్నం లో ఒకరి తర్వాత ఒకరు దూకడంతో గల్లంతు అయ్యారు. వీరిలో ఒకరి మృతదేహం లభ్యమైంది. మరో ఇద్దరి కోసం వెతుకుతున్నారు. మృతులు అనంతగిరి మండలం జీవనబాడు గ్రామస్తులుగా గుర్తించారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అధికారులు అప్రమత్తమై గాలిం పు ముమ్మరం చేశారు.

## కార్మికుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- నాలుగు కొత్త కోడ్‌లతో చారిత్రాత్మక సంస్కరణలు**

**- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



తాడేపల్లి(చైతన్యరథం): దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమం కోసం ఆదివారం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు చారిత్రాత్మక సంస్కరణలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. కార్మికుల గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణ పట్ల ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. మొదటిదైన సామాజిక భద్రత కోడ్ 2020 కింద సామాజిక భద్రత రంగంలో తొమ్మిది చట్టాలను ఏకీకరించి కొత్త కోడ్ తెచ్చా మని, ముఖ్యంగా అసంఘటిత రంగం, గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లకు మొదటిసారిగా సోషల్ సెక్యూరిటీ ప్రయోజనాలు అందుతు న్నాయని పేర్కొన్నారు. దేశవ్యా ప్తంగా నేషనల్, స్టేట్ సోషల్ సెక్యూరిటీ బోర్డులు ఏర్పాటు చేసి సోషల్ సెక్యూరిటీ ఫండ్ సృష్టించామని వివరించారు. జ్యూఖీ, ESIC ప్రయోజనాలను అన్ని రంగాలకు విస్తరించాం. తల్లి, తండ్రి, భార్య, పిల్లలు మాత్ర మే కాకుండా అత్త-మామలు కూడా ESIC వైద్య సేవలను పొందవచ్చని చెప్పారు. ఫ్యాక్టరీ నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో ప్రమాదం జరిగినా ESIC పూర్తి ప్రయోజనాలు వర్తిస్తాయి. మహిళ ఉద్యోగులకు 26 వారాల మాతృత్వ సెలవులు, అవసరమైతే Work From Home సౌకర్యం ఉంచామని తెలిపారు. రెండో కోడ్ అయిన పారిశ్రామిక వివాదాల కోడ్ 2020 కింద 51 శాతం సభ్యత్వం ఉన్న ట్రేడ్ యూనియన్‌లకు చట్టబద్ధ గుర్తింపు ఇస్తున్నామని చెప్పారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయీ లకు కూడా శాశ్వత ఉద్యోగుల్లాగే అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఉద్యోగం కోల్పోయిన వారికి వర్కర్ రీ-స్కిల్లింగ్ ఫండ్ ద్వారా 15 రోజుల వేతనం అందిస్తామని తెలిపారు. 300 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. మూడో కోడ్ వేతనాలపై కోడ్ 2019 కింద కనీస వేతనం కన్నా తక్కువ చెల్లించే అవకాశాన్ని పూర్తిగా నిరోధించామని చెప్పారు. ఓవర్‌టైమ్‌కు రెట్టింపు వేతనం తప్పనిసరి. పురుష-మహిళలకు సమాన వేతనం, లింగ వివక్షకు నో అన్నారు. వేతనాలు సకాలంలో చెల్లించడం చట్టబద్ధ బాధ్యత అని తెలిపారు.

**ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్, వర్కింగ్ కండిషన్స్ కోడ్ 2020**

ప్రతి ఉద్యోగికి వార్షిక హెల్త్ చెకప్, అపాయింట్‌మెంట్ లెటర్, పెద్ద సంస్థల్లో సేఫ్టీ కమిటీలు తప్పనిసరి చేశారు. వలస కార్మికు లకు జర్నీ అలవెన్స్, పీడీఎస్ పోర్టబిలిటీ అందుబాటులో ఉంది. డిజిటల్ మీడియా, డబ్బింగ్ ఆర్టిస్టులు కూడా కార్మిక రక్షణ పరిధి లోకి వస్తారు. మహిళలకు రాత్రిపూట పనికి భద్రతా చర్యలతో అనుమతి, పని అనంతరం ఇంటివరకు భద్రతగా చేర్చే బాధ్యత యాజమాన్యంపై ఉంది. ముఖ్యంగా కార్మికుడి ఇష్ట ప్రకారం 8 గంటలు లేదా 10 గంటల పని చేయవచ్చని తెలిపారు. 50 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో శిశు సంరక్షణ కేంద్రం తప్పనిసరి. అలాగే కార్మికుడు బలపడితే దేశం బలపడుతుంది. కార్మికుల జీవన ప్రమాణాల పెంపు కోసం, భద్రత కోసం, గౌరవం కోసం ఈ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

చైతన్యరథం

## కూటమి ప్రభుత్వంలో..

# పురాతన ఆలయాలకు పూర్వ వైభవం

- **రాష్ట్ర పురపాలక మంత్రి పొంగూరు నారాయణ ఉద్ఘాటన**
- **నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ వెంకటమ్మ పేరంటాలమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం**
- **దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి నారాయణ భూమి పూజ**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రంగనాయకులపేటలో భక్తుల కొంగుబంగారమై విధాజిల్లుతున్న శ్రీ వెంకటమ్మ పేరంటాలమ్మ ఆలయ రూపురేఖలు మారనున్నాయని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఆలయంలో రూ.1.15 కోట్లతో అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేతలు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి లతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ భూమి పూజ చేశారు. శ్రీ వెంకటమ్మ పేరంటాలమ్మ ఆలయంలో మూడంతస్తుల రాజగోపురం, మహామండపం, అర్చక స్వామి నివాసం, కార్యాలయ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ముందుగా మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిలకు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆలయ మర్యాదలతో అర్చకులు, స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పేరంటాళ్ళమ్మను దర్శించి మంత్రులు, ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ శ్రీ వెంకటమ్మ పేరంటాళ్ళమ్మ ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కామన్ గుడ్ ఫండ్స్ ద్వారా ఆలయ అభివృద్ధి కోసం కోసం రూ.1.15 కోట్ల రూపాయలు కేటాయించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 300 సంవత్సరాల పూర్వం ఉదయగిరి నవాబులు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు ఉన్నాయని తెలిపారు. వైద్యురాలిగా ప్రసిద్ధిగాంచి దేవతగా కొలవబడుతున్న పేరంటాళ్ళమ్మ తల్లికి మహిమాన్విత శక్తులున్నాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని చెప్పారు. ఈ ఆలయంలో అమ్మవారిని దర్శించి మొక్కుకొంటే ఎలాంటి జబ్బయినా చిటికెలో నయం అయిపోతుందన్నది అందరి నమ్మకం అని మంత్రి తెలిపారు. ప్రాముఖ్యత ఉన్న ఈ ఆలయ అభివృద్ధి పనుల్లో తాము కూడా భాగస్వాములం కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సిటీ నియోజకవర్గంలో నాలుగు దేవాలయాల్లో అభివృద్ధి పనులకు రూ.23.95 కోట్లు కేటాయించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటమ్మ పేరంటాళ్ళమ్మ ఆలయం పురాతనమైనదన్నారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో ఈ ఆలయానికి వస్తుంటారని తెలిపారు. ఈ ఆలయం వెనుకనే తాను నివాసం ఉంటానన్నారు. మహిళా భక్తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుండటంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేస్తామని మాటిచ్చారు. తనకు దేవాదాయశాఖ ప్రక్షాళన బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పగించారన్నారు. ఈ ప్రాంతంలో రామాలయ పునర్నిర్మాణ పనులకు త్వరలో శ్రీకారం చుడతామని తెలిపారు. రంగనాయకులపేటలో సత్రం స్థలం ఆక్రమణకు గురైందన్నారు. అన్యాక్రాంతమైన ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని పార్కు రోడ్డుకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని ఆలయాలను ప్రక్షాళన చేసి పునర్నిర్మిస్తామన్నారు. నెల్లూరు నగరానికి అందరి సహకారంతో ఆధ్యాత్మిక శోభ తెస్తామని చెప్పారు. దేవాదాయశాఖ అందరి ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు.

తదనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. 5 వేల పై చిలుకు గుడులకు ధూపదీప నైవేద్యాల కోసం పదివేల రూపాయల చొప్పున సీఎం చంద్రబాబు కేటాయించారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో సీఎం ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మంత్రి నారాయణ అభివృద్ధికి మరో పేరుగా నిలిచారన్నారు. నెల్లూరుకు ఇద్దరు సమర్థులైన మంత్రులు ఉండటం మన అదృష్టం అని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్‌తో పాటు టీడీపీ ముఖ్యనేతలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి బాబా మార్గం ఆదర్శప్రాయం

- **సేవా కార్యక్రమాలకు నెలవు ప్రశాంతి నిలయం**
- **అనంతపురంలో తాగునీటి ఎద్దడి తీర్చారు**
- **దేశ విదేశాల్లో అభిమానులు, భక్తులు**
- **సత్యసాయి శత జయంతి వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): శ్రీసత్యసాయి బాబా మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి ఆదివారం మంత్రి పాల్గొని పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సత్యసాయి జయంతిని నిర్వహించడం హర్షణీయం అన్నారు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి సహా అనేక మంది ప్రముఖులు పుట్టపర్తిని దర్శించుకోవడం మన రాష్ట్రానికే గర్వకారణం. సత్యసాయి లాంటి గొప్ప వ్యక్తులు మన తెలుగు వారు అని చెప్పుకోవడానికి గర్వంగా ఉంది. సత్యసాయి బాబా చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రపంచానికి ఆదర్శప్రాయం. ఎడారిగా ఉండే అనంతపురం ప్రాంతానికి తాగునీరు తెప్పించిన ఘనత ఆయనదే. స్కూల్స్, కాలేజీలు, ఆస్పత్రుల నిర్వహణతో పేదలకు అండగా నిలిచారు. ఆయన ప్రారంభించిన సేవలను సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ కొనసాగిస్తోంది. పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం పేరుకు తగ్గట్లుగానే ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. ఆ వాతావరణంలో అడుగు పెట్టగానే ఆధ్యాత్మిక భావన కలుగుతుంది. అందుకే దేశ విదేశాల నుండి ఎంతో మంది భక్తులు వస్తున్నారు. సత్యసాయి బాబా ట్రస్టు సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో సీఐడీ బృందం విచారణ

- **గత ప్రభుత్వంలో నిమ్మలపై వైసీపీ దాడి**
- **అప్పట్లో కేసు నమోదు చేయని పోలీసులు**
- **కూటమి ప్రభుత్వంలో కేసు నమోదు..దర్యాప్తు**

అమరావతి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రస్తుత మంత్రి నిమ్మల రామానాయుడుపై జరిగిన దాడి సంఘట నపై పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం సీఐడీ బృం దం విచారణ జరిపింది. రాజమండ్రి సీఐడీ ఏఎస్పీ ఆస్మ ఫర్హీన్ నేతృత్వంలో జరిగిన ఈ విచారణలో సంఘటన జరిగిన ప్రాంత మైన టిడ్కో గృహాల కాలనీలో లబ్ధిదారులను, సాక్షులను విచారిం చారు. అప్పట్లో దాడిపై పాలకొల్లు పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యా దు చేసినా కేసు నమోదు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి రాగానే అప్పటి ఫిర్యాదును కేసుగా నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి విచారణలో 2022లో వైసీపీ ప్రభు త్వంలో పాలకొల్లు పట్టణ టిడ్కో గృహాల కాలనీ వద్ద జరిగిన గృహాల పంపిణీ కార్యక్రమంలో అధ్యక్షత వహించాల్సిన అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న నిమ్మలతో పాటు అప్పటి ఎమ్మెల్సీ అంగర రామ్మో హన్ తదితరులు వేదిక ఎక్కుతుండగా వైసీపీ నాయకులు కుట్ర పూరిత పథకం ప్రకారం కిరాయి మూకలను స్టేజి పైకి ఎక్కించా రు. నిమ్మలను హతమార్చాలని ఉద్దేశంతో దాడికి పాల్పడుతూ కత్తి వంటివి సైతం ఉపయోగించి తీవ్ర పదజాలంతో దూషిస్తూ గెంటే యడంతో కిందకు పడిపోయారు. దాడికి పాల్పడిన వ్యక్తి నుంచి అప్పట్లో లైఫ్ కత్తిని స్వాధీనపరుచుకున్నారు. ఈ ఘటనపై అప్పట్లో తాడి శశిధర్ పాలకొల్లు పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా వైసీపీ నాయకుల ఒత్తిడితో పోలీసులు కేసు నమోదు చేయలేదు. వైసీపీ హయాంలో టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న రామానాయుడు అప్ప ట్లో ఆ ప్రభుత్వ పనితీరును ఎప్పటికప్పుడు ఎండగట్టేవారు. అసెం బ్లీలో అప్పటి సీఎం జగన్‌రెడ్డి అవినీతి, అరాచక పాలనను ప్రశ్నిం చారు. ఈ నేపథ్యంలో ఆయనపై కక్ష పెంచుకున్న వైకాపా ప్రభు త్వం, ఇన్‌చార్జిగా ఉన్న మిథున్‌రెడ్డి వంటి నాయకులు ఆయనను అణిచివేయాలని అనునిత్యం ప్రయత్నించే వారని, అందులో భాగం గా ప్రోటోకాల్ కూడా పాటించకుండా ఇబ్బంది పెట్టేవారని, చివరకు హత్యాయత్నం కుట్రకు పాల్పడి ఉంటారని విచారణలో కొందరు తెలిపినట్లు తెలిసింది. అందులో భాగంగానే పాలకొల్లు టిడ్కో ఇళ్ల కార్యక్రమానికి నిమ్మలను పిలవకపోగా.. ఆయన వస్తే నిలువరించాలని చేసిన ప్రయత్నంలో ఆ ఘటన జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రామానాయుడు ఎమ్మెల్యేగా మూడోసారి గెలిచి మంత్రి అయ్యారు. తనకు జరిగిన అన్యా యాన్ని, తనపై జరిగిన దాడిని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కూట మి ప్రభుత్వంలో కేసు నమోదు చేసి నరసాపురం డీఎస్పీ శ్రీవేద దర్యాప్తు జరిపారు. సీఐడీ బృంద విచారణలో నరసాపురం డీఎస్పీ శ్రీ వేద, పాలకొల్లు పట్టణ సీఐ రజనీకుమార్ తదితరులు ఉన్నారు.

## దేశానికి గర్వకారణంగా అంధ మహిళలు

- **టీ 20 వరల్డ్‌కప్ విజయంపై మంత్రి మండిపల్లి హర్షం**

అమరావతి (చైతన్యరథం): అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్‌లో భారత్ గెలుపుపై క్రీడాశాఖ మంత్రి మండిపల్లి మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయంతో జయకేతనం ఎగురవేసిన టీం ఇండియాకు అభినందనలు తెలిపారు. మహిళల అసాధారణ ప్రతిభ దేశానికి గర్వకారణం నిలిచింది. ప్రతికూలతలను జయించి చరిత్ర సృష్టించిన భారత మహిళా జట్టు పోరాట పటిమ, సామర్థ్యం అందరికి ఆదర్శం. క్రీడల్లో సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అంధుల మహిళల టీ20 ప్రపంచ కప్ విజయం యువతకు స్ఫూర్తి. క్రీడల్లో దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారు. రాష్ట్ర ప్రభుత్వం పారా గేమ్స్‌తో పాటు అంధుల, బధిరుల క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

## అంధ మహిళల వరల్డ్‌కప్ విజయం..గర్వకారణం

- **ఫైనల్‌లో రాష్ట్ర బాలిక కరుణకుమారి ప్రతిభకు ప్రత్యేక అభినందనలు**
- **మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



అమరావతి (చైతన్యరథం): అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్ సాధించిన భారత జట్టుకు రాష్ట్ర దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు శుభాకాంక్షలు. జట్టు సభ్యుల సమష్టి కృషి, అకుంఠిత దీక్ష, పట్టుదలతో విజయం సాధించారు. ఈ మ్యాచ్ లో 42 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖలోని ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని పంగి కరుణ కుమారికి మనస్ఫూర్తిగా ప్రత్యేక అభినందనలు. కరుణ కుమారికి సహకరించిన పాఠశాల సిబ్బందిని అభినందిస్తున్నా. కరుణ కుమారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రికెట్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించి అన్ని విధాల ప్రోత్సహించాం. ఈ మ్యాచ్‌లో కరుణకుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం. విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాల కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందనేదానికి ఇదే నిదర్శమని మంత్రి డా. స్వామి అన్నారు.

## చారిత్రాత్మక విజయం: శాప్ చైర్మన్

అమరావతి (చైతన్యరథం): అంధ మహిళల టీ 20 ప్రపంచకప్ ఫైనల్లో భారత జట్టు చారిత్రాత్మక విజయం సాధించటం పట్ల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో నేపాల్‌పై ఘన విజయం సాధించిన మహిళా జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. విజయానికి కీలకమైన పరుగులు చేసిన మన తెలుగు తేజం పి. కరుణకుమారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పారా క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది, కరుణ కుమారికి క్రీడా ప్రోత్సాహక నగదును ఇచ్చి ప్రోత్సహిస్తామని రవినాయుడు తెలిపారు.

# సత్యసాయి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టాలి

## పాతపట్నం శాసనసభ్యుడు మామిడి గోవిందరావు పిలుపు



పాతపట్నం, (చైతన్యరథం): నియోజకవర్గం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకలలో భాగంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులుడు మామిడి గోవిందరావు ముఖ్య అతిధిగా హాజరెయ్యారు. భగవాన్ సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "భగవాన్ సత్యసాయి బాబా మానవతా సేవకు ప్రతీక, ఆయన బోధనలు సమాజాన్ని నడిపించే శక్తి కలిగినవి. ప్రేమ, సేవ, నమ్మకం అనే మూడు మూలసూత్రాలు ఆయన మనకు అందించిన అమూల్యమైన వరాలు. పాతపట్నం ప్రజలు కూడా ఈ బోధనలు అనుసరిస్తూ సమాజ సేవలో ముందుండాలి" అని తెలిపారు.అలాగే ఆయన శతజయంతి సంవత్సరాన్ని ప్రజలందరూ సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ సీఎం రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం



## పుష్పగుచ్చాలిచ్చిన ఎమ్మెల్యే సిందూర, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకలకు పుట్టపర్తికి విచ్చేసిన ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టపర్తి విమానాశ్రయం లో ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్చం అందించి సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహుకరించి శాలువతో సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, కందుల దుర్గేష్ ,సవితమ్మ , మిత్ర మంత్రులు ,ఎంపీలు ,పార్థసారథి అంబికా లక్ష్మీనారాయణ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, కదిరి ఎమ్మెల్యే కందికుంట, ఇతర ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తి హిల్ హ్యూ స్టేడియంలో బాబా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.



# దిగ్గజ పాలనా సారథులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

## కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



తాడికొండ, (చైతన్యరథం): గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గ పరిధిలోని మేడి కొండూరు, గుండ్లపాలెంలలో వివిధ అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్తో కలిసి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ, అభిప్రాయాలకు, రాజకీయాలకు దూరంగా ఆలోచించి, మంచినాయకులను గెలిపించుకుంటే ఎలా అభివృద్ధి సాధించవచ్చో చెప్పేందుకు ఈ గ్రామమే ఓ ఉదాహరణ అని చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. పత్తిరైతుల సమస్యలు తెలుసుకుంటున్నామని, వీటికి కచ్చితంగా సరైన పరిష్కారం చూపిస్తామని అన్నారు. కౌలు రైతులు బాగుంటేనే వ్యవసాయం బాగుంటుందని చెప్పారు. కౌలు రైతులకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వైకాపా హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీవైపు కన్నెత్తి చూడలేదని, ఇప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఏపీకి వందలాది పరిశ్రమలు, రూ. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.

# ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా విద్యాశాఖ అడుగులు



సంగం, (చైతన్యరథం): మంత్రి నారా లోకేశ్ లక్ష్యానికి అనుగుణంగా విద్యాశాఖాధికారులు అడుగులు వేస్తున్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు నగారా మోగింది. 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు కొనసాగనున్నాయి. గతేడాదికన్నా మంచి ఫలితాలు సాధించాలనే లక్ష్యంగా వందరోజుల ప్రణాళికని గతంకన్నా భిన్నంగా నిర్వహించేందుకు విద్యాశాఖ... సమాయత్తమవుతోంది. సామర్థ్యాలకు అనుగుణంగా డిసెంబరు ఆరు నుంచి మార్చి నెల 15వతేదీ వరకు కార్యాచరణను విద్యాశాఖ రూపొందించింది. విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా అమలు చేయనున్నారు. వెనకబడిన వారు ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేకంగా సన్నద్ధం చేయడం, ఏ, బి శ్రేణుల వారు అత్యుత్తమ ఫలితాలు పొందేలా. తీర్చిదిద్దనున్నారు. నిత్యం ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల వరకు రోజుకో సబ్జెక్టుకు సంబంధించి రెమిడియల్ తరగతులు (అర్థం కాని పాఠ్యాంశాలపై తిరిగి బోధన చేయడం), 8.15 నుంచి నాలుగు గంటల వరకు నాలుగు సబ్జెక్టులపై బోధన జరుగుతుంది. నాలుగు నుంచి అయిదో గంటల మధ్య రోజుకో పాఠ్యాంశంపై పరీక్షలు నిర్వహించి విద్యార్థులు ఏ మేర నేర్చుకున్నారో అసెస్మెంట్ చేస్తారు. జనవరి అయిదు నుంచి ఫార్మేటివ్ అసెస్మెంట్-3 పరీక్షలుంటాయి. సంక్రాంతి సెలవుల్లో వారు రోజుకు నాలుగు సబ్జెక్టులు చదవాల్సి ఉంది. ఫిబ్రవరి 30 నుంచి ప్రీఫైనల్, మార్చి రెండు నుంచి గ్రాండ్ టెస్టు నిర్వహించనున్నారు.

### పరీక్ష రాయనున్న 29,830 మంది విద్యార్థులు

ఈసారి హాల్ టికెట్పై పరీక్ష కేంద్రాల చిరునామాను క్యూఆర్కోడ్గానూ ముద్రించనున్నారు. దాంతో విద్యార్థులు సులువుగా వాటిని గుర్తించి, జాప్యం లేకుండా సకాలంలో చేరుకునే అవకాశం ఉంది. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు జరగనున్నాయి. కాగా గత విద్యాసంవత్సరంలో 28,275 పరీక్షకు హాజరుకాగా 83.58శాతంతో 23,633 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 28,830 మంది హాజరు కానుండగా, బాలురు 15,058, బాలికలు 14,772 మంది ఉన్నారు. ఈ సారి పరీక్షల నిర్వహణ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని, నూరుశాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించామని పరీక్షల విభాగం జిల్లా అధికారి జానకీరాం తెలిపారు.









విజయనగరం విజ్జీ స్టేడియంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్న స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు

# వైభవంగా తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు

## వేడుకల్లో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి





తిరుచానూరు, (చైతన్యరథం): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు టీటీడీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెకు అర్చకులు, టీటీడీ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు ఘనస్వాగతం పలికారు. పసుపు, కుంకుమ, పుష్పాలు, తామరపువ్వులతో కూడిన పూజా సామగ్రి అమ్మవారికి సమర్పించి, ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పా ఆలయంలోని వేదాశ్వీరచన మండపంలో వారిని వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. పులివర్తి నాని చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రెండవసారి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకునట్లు ఎమ్మెల్యే సతీమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# అందరి సహకారంతో ఆలయాల అభివృద్ధి

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

ఆత్మకూరు, (చైతన్యరథం): ఆత్మకూరు మినీ బైపాస్ రోడ్డు సమీపంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ వంశపారంపర్య కుటుంబ సభ్యునిగా కాటంరెడ్డి రవీంద్రారెడ్డి ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ వంశపారంపర్య అధ్యక్షుడిగా రవీంద్రారెడ్డికి ఆలయ అభివృద్ధి బాధ్యతలను అప్పగిస్తున్నామని వెల్లడించారు. త్వరలోనే ఆలయ పాలకమండలి సభ్యులను నియమించాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించామన్నారు. ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు. అందరి సహకారంతో ఆత్మకూరును అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. మినీ బైపాస్ రోడ్డు ను 100 అడుగులతో నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేలా పనులు చేపట్టామన్నారు. దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను పట్టాలెక్కిస్తూ ఆత్మకూరు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. పునర్నిర్మాణంతో పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నామన్నారు. ప్రతి గుడిలోనూ భగవంతుని ఆరాధన, ధూప దీప నైవేద్యం కోసం రూ.10 వేలు మంజూరు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక శోభతో ఆలయాలు దేదీప్యమానంగా వెలుగొందేలా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఆలయాలను తీర్చిదిద్దుతున్నామన్నారు.

# బలహీన బూత్‌ల్లో టీడీపీ పటిష్టతకు ప్రణాళికలు

## పార్టీ సమావేశంలో క్షేత్ర స్థాయి ఇన్చార్జిలకు బాధ్యతల అప్పగింత

అమలాపురం, (చైతన్యరథం): అమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్లమెంట్ పరిధిలో గల 7 నియోజకవర్గాలలోని బలహీనంగా ఉన్న పోలింగ్ బూత్ లకు కేటాయించిన పార్టీ నాయకులతో జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బలహీనంగా ఉన్న బూత్ లలో ఏవిధంగా ముందుకు వెళ్ళాలి అనే విషయాల, విధివిధానాలపై చర్చించారు. పార్లమెంట్ మొత్తం 130 బూత్ లను 25 మంది పరిశీలకులను నియమించగా ఈ సమావేశానికి 21 మంది హాజరైనారు. రేపటి నుండి ఫీల్డ్ లోకి వెళ్లి పని పూర్తి చేయుటకు ఫార్మాట్ లను అందజేశారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఏముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పరిశీలకులు హాజరైనారు.





# జీడి నెల్లూరు తెలుగుదేశం పార్టీ గ్రామపంచాయతీ అధ్యక్షుడిగా కృష్ణ

గంగాధర నెల్లూరు, (చైతన్యరథం): జీడి నెల్లూరు టిడిపి గ్రామపంచాయతీ అధ్యక్షుడుగా గంగాధర నెల్లూరు గ్రామానికి చెందిన నిరుగట్టి కృష్ణన్ ను ఆ పార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణన్ ను టిడిపి మండల కో-ఆర్డినేటర్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సత్కరించారు, ఆయనకు ఈ పదవి అప్పగించినందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పంచాయతీ ప్రజలకు అందే విధంగా సేవ చేస్తానని పిలుపునిచ్చారు, దీంతోపాటు పంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్ద రామచంద్రయ్య,టిడిపి సీనియర్ నాయకులు ఆబురు,షణ్ముగం,మూర్తి, రాజేష్,ధన శేఖర్,గ్రీన్ బాబు, ఆనందబాబు తోపాటు పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, (చైతన్యరథం): ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మందిరంలో ఆదివారం నిర్వహించిన శతజయంతి ఉత్సవాల్లో స్థానిక శాసనసభ్యుడు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే భగవాన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన, ఆలయ పరిసరాల్లో నిర్వహించిన సేవా కార్యక్రమాలను కూడా పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "భగవాను సత్యసాయి బాబా జ్ఞానం, ప్రేమ, సేవ సమాజానికి శాశ్వత బాటలు చూపాయన్నారు. ఆయన బోధనలు మన జీవితాలను మారుస్తాయి.ఈ శతజయంతి సందర్భం ప్రతి ఒక్కరూ సేవా ధర్మాన్ని ఆచరించడానికి మంచి అవకాశం" అని వెల్లడించారు. పాతపట్నం ప్రజలు సామాజిక సేవలో ముందుండాలని, యువత బాబా ఆత్మీయ బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి శతజయంతి వేడుకలు

## పాల్గొన్న నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




నందిగామ, (చైతన్యరథం): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 100వ పుట్టినరోజు సందర్భంగా నందిగామ పట్టణంలోని సాయి మందిర్‌లో ఆదివారం ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. స్వామివారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన ఆమె, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులతో కలిసి అనుసరించారు. అనంతరం, భక్తులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వామివారి జీవిత సేవలను గుర్తుచేసుకుని, భక్తులకు ప్రేరణాత్మక మాటలు బోధించారు. "స్వామివారి మధురమైన మాటలు 'సేవ చేయండి, సేవ్ చేస్తాను' సమాజ శ్రేయస్సుకు ఎంతో ఉపయోగకరమైనవి. ఈ సందేశాలు మనల్ని మానవత్వం, సేవా భావనలతో ముందుకు నడిపిస్తాయి. సత్యసాయి సేవలు మన ప్రదేశంలో ఆధ్యాత్మికత, సామాజిక సంక్షేమానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయి" అని ఆమె చెప్పారు. కార్యక్రమం ముగింపున, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే సౌమ్య చురుకుగా పాల్గొన్నారు. నందిగామ పట్టణంలోని గీతా మందిర్ గాంధీ సెంటర్‌లలో జరిగిన ఈ వితరణ కార్యక్రమంలో వేలాది మంది భక్తులకు అన్నం, ప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక సాయి భక్తులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవకాశంలో స్వామివారి జీవిత ఆచరణలు, సేవా మార్గాల గురించి చర్చలు జరిగి, భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహం మరింత పెరిగింది. నందిగామలో సత్యసాయి భక్తి సమాజం ఈ వేడుకలను భవ్యంగా నిర్వహించడంతో పట్టణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నత్వం స్థానిక ప్రజలలో మరింత ఆకర్షణ కలిగించడమే కాక, స్వామివారి సందేశాలు సమాజంలో వ్యాప్తి చెందేలా ప్రోత్సహించడం జరిగినది. కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా కమిటీ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,భక్తులు, మహిళలు, కూటమి నేతలు,స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వెంటాడుతున్న వరుణదేవుడు

## బంగాఖాతంలో బలహీన పడుతున్న వాయుగుండం

అమరావతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను వరుణుడు వీడడం లేదు. రాష్ట్రంలో ఎక్కడో అక్కడ వర్షాలు పడుతూనే ఉన్నాయి. దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ ఆదివారం వెల్లడించింది. ఇది పశ్చిమ - వాయువ్య దిశగా కదులుతూ సోమవారానికి ఆగ్నేయ బంగాళాఖాతం ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. తదుపరి 48 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఇది తుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో మంగళవారం నాటికి నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.

# ఘనంగా తెలుగు యువత అధ్యక్షుడు విజయభాస్కర్ పుట్టినరోజు వేడుకలు



రంపచోడవరం, (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంఅఖి మండల అధ్యక్షులు గోళ్ల చంటిబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు అందరూ మఠం విజయభాస్కర్ పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు మాట్లాడుతూ నడవడిక మా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు అందరికీ ఆదర్శంగా ఉండాలని మనస్ఫూర్తిగా దైవాన్ని ప్రార్థిస్తూ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ కీ దేవీపట్నం మండలం సీనియర్ నాయకులు కార్యకర్తల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగాధర్,మండల సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు గారు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, మార్కెటింగ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, సొసైటీ నెంబర్ పల్లపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ గారు, మాజీ ఎంపీటీసీ ముచ్చు చిన్ని ,యూనిట్ ఇన్చార్జ్ అడబాల వీరభద్రం, మహిళా అధ్యక్షురాలు కారం పోచమ్మ, గండి పోచమ్మ డైరెక్టర్ కరుణ సత్యనారాయణ,ఐటీడీపి కార్యదర్శి కుటుంబరెడ్డి, చిక్కాల బుర్రయ్య,కొమరం చిట్టిబాబు,పాతాళ పండు, కోసు శాంత కుమారి గా,యాండ్రా ఆంజనేయులు,పెంటపాటి నాగేశ్వరరావు, మాజీ వాణిజ్య విభాగం కొత్తపల్లి అన్నారం, మడకం శ్రీను, మల్లేష్, జోగి చిన్న కాసు, మట్టా నరసింహ, జనసేన నాయకులు దివిటి ఆంజనేయులు, కొత్తపల్లి సతీష్, ఐనవిల్లి భద్రం, ఓంబోలు వెంకన్నబాబు, ముక్క శివ,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




అయినవిల్లి: అయినవిల్లి సిద్ధి వినాయక స్వామివారిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. దర్శించుకున్నారు. స్వామివారికి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణరాజు పుష్ప గుచ్ఛం అందించి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశారు. ఆయన వెంట అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# నరసరావుపేలో బైపాస్‌లతో ట్రాఫిక్ నియంత్రణ

నరసరావుపేట, (చైతన్యరథం): జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా పట్టణాల్లో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు బైపాస్‌లు నిర్మిస్తున్నారు. దాచేపల్లి-మాచర్ల జాతీయ రహదారి 167 ఏడీ మార్గంలో గురజాల, రెంటచింతల, మాచర్ల పట్టణాల్లో ప్రస్తుతం ఉన్న రహదారులు అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా మూడు పట్టణాల్లో రహదారులు, డ్రెయిన్ల అభివృద్ధికి జాతీయ రహదారుల సంస్థ రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసింది. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. తొమ్మిది. నెలల వ్యవధిలో అభివృద్ధి పనులు పూర్తిచేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఆయా పట్టణాల నుంచి బైపాస్ లోకి ప్రవేశించే మార్గాలను కూడా విస్తరించి అభివృద్ధి చేస్తున్నందున వాహన చోదకులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. పల్నాడు జిల్లాలో అద్దంకి నార్కట్పల్లి, నకిరేకల్-ఏర్పేడు మార్గాలను అనుసంధానం వేసే 167 ఏడీ జాతీయ రహదారి (దాచేపల్లి- మాచర్ల) అభివృద్ధి చేయడంతో రవాణా



అవకాశాలు మెరుగవుతాయి.

## రూ.50 కోట్లతో విస్తరణ పనులు

దాచేపల్లి-మాచర్ల మార్గంలో గురజాల, రెంటచింతల, మాచర్ల ఉన్నాయి. వీటి గుండా ప్రస్తుతం ఉన్న మార్గం: వెళుతుండగా ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మూడింటికి బైపాస్లు నిర్మించారు. అయితే పట్టణాల్లో రోడ్లు విస్తరించడంతోపాటు మార్గానికి రెండువైపులా డ్రెయిన్లు నిర్మించి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చూడటానికి రూ.50 కోట్లు వెచ్చిస్తున్నారు. మాచర్లలో 4.8 కిలోమీటర్ల దూరం ప్రస్తుతం ఉన్న మార్గాన్ని రెండువైపులా 10 అడుగుల మేర విస్తరించడంతోపాటు రెండువైపులా డ్రెయిన్లు నిర్మిస్తారు. రెంటచింతలలో నాలుగు కిలోమీటర్ల మార్గాన్ని రెండువైపులా 15 అడుగుల మేర: విస్తరించి అవసరమైనచోట 500 మీటర్లు దూరం డ్రెయిన్ నిర్మిస్తారు. గురజాలలో ప్రస్తుతం నాలుగు వరుసల రహదారి ఉంది. 4.2 కిలోమీటర్ల మేర మార్గాన్ని ఇరువైపులా 10 అడుగుల మేర విస్తరించి అవసరమైన ప్రాంతాల్లో డ్రెయిన్ నిర్మిస్తారు. దీంతో పట్టణాల్లో ప్రస్తుతం ఉన్న మార్గాల రూపురేఖలు మారనున్నాయి.

ఆయా పట్టణాల్లోకి బైపాస్ నుంచి రావడానికి పట్టణం నుంచి తిరిగి బైపాస్ లోకి ప్రవేశించడానికి వీలుగా ప్రస్తుతం ఉన్న మార్గాలను ఇరువైపులా 10 అడుగుల వెడల్పుతో విస్తరిస్తారు. దాచేపల్లి-మాచర్ల మధ్య జాతీయ రహదారి రెండుచోట్ల మినహా మిగతా భాగం పూర్తయింది. గుంటూరు నుంచి నాగార్జునసాగర్ వెళ్లే వారికి, గురజాల, మాచర్ల నియోజకవర్గాలకు వెళ్లే వారికి ఈ మార్గం అత్యంత అనుకూలంగా ఉంటుంది. గుత్తేదారు ఎంపిక ప్రక్రియ పూర్తయినందున నెలరోజుల్లో పనులు ప్రారంభించి తొమ్మిది నెలల్లో పూర్తిచేస్తామని జాతీయ రహదారుల ఇంజినీరు తెలిపారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం





# నెల్లూరులో ఆధునిక టెక్నాలజీతో మార్కెట్ యార్డు

**నెరవేరనున్న నగరవాసుల చిరకాల స్వప్నం, స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించినమంత్రి డాక్టర్ నారాయణ**



నెల్లూరు, (చైతన్యరథం): నగరవాసుల చిరకాల స్వప్నం నెరవేర్చేల రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా మరెక్కడ లేనివిధంగా అత్యాధునిక టెక్నాలజీ తో రూపొందించిన మార్కెట్ యార్డ్ ను నెల్లూరులో నిర్మించేందుకు వ్యూహరచన చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం నెల్లూరు నరుకూరు రోడ్డులో ఆధునిక హంగులతో తీర్చిదిద్దనున్న మార్కెట్ యార్డ్ కి సంబంధించిన స్థలాన్ని మంత్రి నారాయణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ నమూనాను బ్లూ ప్రింట్ ద్వారా అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అత్యాధునిక వసతులతో కూడిన మార్కెట్ యార్డ్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులని మంత్రి ఆదేశించారు. యార్డులో అవసరమైన అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ మార్కెట్ యార్డ్ లో ప్రజలకు అవసరమైన అన్ని వస్తు సామాగ్రి ఒకే చోట లభ్యమయ్యేలా రూపొందించినట్లు మంత్రి స్పష్టం చేశారు. అందుకు తగినట్లు రూపకల్పన చేయాలంటూ అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. తద్వారా దేశంలోనే మరెక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా నెల్లూరులో మార్కెట్ యార్డ్ రూపుదిద్దుకోబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జియం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి,టీడీపీ ముఖ్య నేతలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు మేయర్‌పై అవిశ్వాస తీర్మానం

**ఎమ్మెల్యే కోటంరెడ్డి సిఫార్సును సమర్థించిన మంత్రి డాక్టర్ నారాయణ**



నెల్లూరు (కలెక్టరేట్): వైకాపాకు చెందిన ప్రస్తుత మేయర్ స్రవంతి తమకు వద్దంటూ 40 మంది నెల్లూరు కార్పొరేటర్లు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎదుట తేల్చి చెప్పారు. మేయర్ దంపతుల అవినీతి కారణంగా తమకు చెడ్డపేరు వస్తోందని వాపోయారు. అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ ఫోర్జరీ సంతకాల కేసులో జైలుకెళ్లి వచ్చాడని తెలిపారు. ఆ దంపతుల చేతివాటం వల్ల పైళ్లు కదలటం లేదన్నారు. వెంటనే కొత్త మేయర్ను నియమించాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ల అభిప్రాయంతో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి ఏకీభవించారు. అవిశ్వాస తీర్మానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో తీర్మానంపై 40 మంది కార్పొరేటర్లు సంతకాలు చేశారు. సోమవారం ఉదయం ఎన్నికల అధికారికి అందించనున్నారు.

# కనిగిరి విద్యార్థుల విహారయాత్ర

**ప్రారంభించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి, (చైతన్యరథం): కనిగిరి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు విహార యాత్ర చేపట్టారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన 10 బస్సులలో భైరవకోనకు విద్యార్థినుల తరలి వెళ్ళారు. యాత్రను ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.







ఒంగోలులో రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న పార్లమెంట్, శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

# వైద్య రంగానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత

**ప్రజారోగ్య రక్షణకు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు అభినందనీయం, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కితాబు**



కందుకూరు, (చైతన్యరథం): కూనం వెంకట సుబ్బారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూనం వెంకట సుబ్బారెడ్డి గారి 14వ వర్ధంతి, ఆయన కుమారుడు అనిల్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా బద్దిపూడిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఉలవపాడు మండలం బద్దిపూడిలో కేవీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. కూనం వెంకటసుబ్బారెడ్డి సతీమణి ఈశ్వరమ్మకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉపశమనం కలుగుతుందని చెప్పారు. గ్రామస్థుల ఆరోగ్య రక్షణకు ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని, టీడీపీ నాయకులు, సుబ్బారెడ్డి తనయుడు రాఘవ రెడ్డికి, బ్రహ్మానంద రెడ్డికి తన అభినందనలు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి వైద్యశిబిరాల నిర్వహణ అవసరమన్నారు. గ్రామస్థులు ఆరోగ్యం బాగా లేకున్నా అంతగా పట్టించుకోరని, ఆసుపత్రికి వెళ్లాలంటే ఆలోచిస్తుంటారన్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. సార్వజనిక బీమా పాలసీ ద్వారా పేదలకు 25 లక్షల వరకు హెల్త్ బెనిఫిట్స్ అందించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రం ఈ తరహా పాలసీని తీసుకురాలేదని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నారని చెప్పారు. వైసీపీ నాయకులు కోటి సంతకాల పేరుతో అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, పీపీపీ విధానంపై అవగాహన లేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు చేర్చేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి, వరంగల్ మాజీ ఎమ్మెల్యే శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్న ముద్దు కృష్ణుడు అలంకరణలో పద్మావతి అమ్మవారు

## చంద్రప్రభ వాహనంపై ఊరేగిన దేవేరి



తిరుచానూరు, (చైతన్యరథం): అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఆదివారం సాయంత్రం చంద్రప్రభ వాహనంపై వెన్నుముద్ద కృష్ణుడి అలంకరణలో భక్తులకు అభయమిచ్చారు. సూర్య భగవానుడు కిరణాల స్పర్శతో పదాలు విహరిస్తూ అలాంటి లక్ష్మీదేవి వెన్న ముద్ద కృష్ణుడి అలంకరణలో చంద్రప్రభ వాహనంలో నాలుగు మాడ వీధిలో విహరిస్తూ అశ్వాలు గజాలు ముందు కదులుతుండగా మంగళ వాయిద్యాల మధ్య భక్తుల కోలాటాల మధ్య అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయం ఇచ్చారు రాత్రి 7:00 నుండి 10 గంటల వరకు వాహన సేవ జరిగింది అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారి సేవించుకున్నారు చీర సాగరంలో ఉద్భవించిన లక్ష్మి కి చంద్రుడు సోదరుడు 16 కలలతో చంద్రప్రభ వాహనంపై ఊరేగుతున్న వాహనంపై అమ్మవారు తనను సేవించే భక్తులకు ఆ చల్లని తల్లి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు వర్ధించారు ఈ వాహన సేవలో శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింగల్ దంపతులు టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం సి వి ఎస్ మురళీకృష్ణ ఎస్పి సుబ్బరాయుడు దంపతులు ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్ అర్చకులు బాబు స్వామి ఏఈఓ దేవరాజులు చలపతి సుభాష్ కర్ నాయుడు సుబ్బరాయుడు ఇతర అర్చకులు మరియు ఇతర అధికారులు అత్యధిక భక్తులు పాల్గొన్నారు




సత్యసాయి శత జయంతిని పురస్కరించుకొని పుట్టపర్తి చిత్రావతి బ్రిడ్జి సమీపంలో ప్రయాణీకుల సౌకర్యార్థం నిర్మించిన పల్లె ఉమా స్మారక బస్సు షెల్టర్‌ను ప్రారంభిస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పాల్గొన్న మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు



పుట్టపర్తి ఆర్టీసీ డిపో సమీపంలో నిర్మించిన సాయి గోకులం పబ్లిక్ పార్క్‌ను ప్రారంభిస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# వరి రైతుకు తీపి కబురందించిన కూటమి

## వివరాలు వెల్లడించిన జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్



కడప, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వరి రైతుకు తీపి కబురు అందించింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటను సాధారణం. ఏ గ్రేడ్లుగా విభజించి ధరను కేటాయించింది. మద్దతు ధరకు విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. 24,718 హెక్టార్లలో సాగు జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్లో 24,718 హెక్టార్లలో ధాన్యాన్ని రెండు రకాలుగా విభజించి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. గ్రేడ్- ఏ రకం క్వింటాకు రూ. 2380, సాధారణ రకు రూ. 2,969కి కొనుగోలు చేయాలని సూచించింది. ఈ- పంట కింద నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే అర్హులుగా నిబంధనల్లో పేర్కొంది. కొండాపురం, ఖాజీపేట, బి. కోడూరు, బి. మటం, పోరుమామిళ్ల, చక్రాయపేట, ప్రొద్దుటూరు, చాపాడు, రాజుపాళెం, చెన్నూరు, మైదుకూరు, సీకేదిన్నె, సిద్ధవటం, దువ్వూరు, కాశీనాయన, జమ్మలమడుగు, వల్లూరు, కడప, మేపల్లె, కమలాపురం, ఒంటిమిట్ట, పెండ్లిమర్రి, ఎర్రగుంట్ల, బద్వేలు, కలసపాడు మండలాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించినట్లు జేసే అదితిసింగ్ తెలిపారు. ఈ- పంటతో పాటు ఈ -కేవైసీ చేయించుకుని ఉండాలన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించాలన్నారు. రవాణా ఖర్చును రైతే భరించాలి. తర్వాత రైతు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుంది. హమాలీ, గోనె సంచులను పౌర సరఫరాల సంస్థ సరఫరా చేస్తుంది. రైతులే సమకూర్చుకుంటే ప్రభుత్వం ఖర్చును అదనంగా చెల్లిస్తుంది. మట్టి, రాళ్లు, ఇసుక వంటివి 1 శాతానికి మించకూడదన్నారు. గడ్డి, చెత్త వంటివీ ఒక శాతానికి మించరాదు. రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న గింజలు 5 శాతానికి మించి ఉండకూడదు. పక్వానికి దానివి, ముడుచుకు పోయిన గింజలు 3 శాతం, తాలు రకం 6 శాతం. తేమ లేక నెమ్ము 17 శాతానికి మించకూడదని తెలిపారు.



తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తజనం

# యూనివర్సల్ హెల్త్ పాలసీకి సీఎం చంద్రబాబు శ్రీకారం

## కోవూరులో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు సన్నాహాలు, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వెల్లడి





కోవూరు, (చైతన్యరథం): నిరుపేదల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు "యూనివర్సల్ హెల్త్ పాలసీ" అనే విన్నూత్న పథకానికి శ్రీకారం చుడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సందర్భంగా శిథిలావస్థకు చేరిన ఇనమడుగు పీహెచ్‌సీ గురించి స్థానిక నాయకులు తన దృష్టికి తెచ్చారని తాను ఎమ్మెల్యే కాగానే నియోజకవర్గంలో ప్రజలకు వైద్య సదుపాయాల గురించి తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిని సందర్శించానన్నారు. నూతన భవన నిర్మాణానికి సంబంధించి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతోఆయన ప్రత్యేక చొరవ తీసుకొని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వారి ద్వారా హాస్పిటల్ నిర్మాణానికి 1 కోటి 98 లక్షల సిఎస్ఆర్ ఫండ్స్ మంజూరు చేయించారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటల డాక్టర్లు అందుబాటులో వుండేలా జిల్లా వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని వేదికపై వున్న జిల్లా వైద్యాధికారికి ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య అందివ్వాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని 18 నెలల కూటమి పాలనలో కోవూరు నియోజకవర్గంలో అనారోగ్య పీడితులకు దాదాపు 6 కోట్లు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేసారు. కోవూరు నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం దిశగా తాను చేస్తున్న కృషిని ఆమె ప్రజలకు వివరించారు. విద్య, వైద్య రంగాలలో కోవూరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలన్నది తన సంకల్పమన్నారు. నిరు పేదల ఆరోగ్య భద్రత కోసం అతి త్వరలోనే "యూనివర్సల్ హెల్త్ పాలసీ" అనే పథకానికి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టబోతున్నారని దీని ద్వారా పేదలకు ఏడాదికి ఉచితంగా 25 లక్షల విలువ చేసే వైద్య సేవలు అందుబాటులోనికి రానున్నాయన్నారు. కోవూరు నియోజకవర్గంలో రైతులు సుభిక్షంగా వుండాలని ఆమె ఆకాంక్షించారు. ఇప్పటికే రైతులకు 2 విడతలుగా యూరియా పంపిణి చేపట్టామని 20 ఏళ్లుగా పూడికలు తీయని సాగునీటి కాలువలలో తన హయాంలో సిల్ట్ క్లియరెన్స్ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉగాది నాటికి పేదల ఇళ్ల పట్టాలు, పక్కా ఇళ్ల సమస్యలు పరిష్కరిస్తామని ఆమె ఈ సందర్భంగా హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, స్థానిక వైద్యాధికారి నిరంజన్, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ కొల్లారెడ్డి సునీల్ రెడ్డి, వైస్ సర్పంచ్ చేజర్ల మహేష్, తెలుగుదేశం సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి మదన్ రెడ్డి, నల్లపరెడ్డి సురేష్ రెడ్డి, స్థానిక నాయకులు తోట వెంకటేశ్వర్లు రెడ్డి చింతలపూడి పెంచలయ్య పాల్గొన్నారు.



## జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణానికి విదేశీ అతిథులు

- నేపాల్, భూటాన్, శ్రీలంక, మారిషస్, కెన్యా, మలేసియా నుంచి జడ్జీలు
- సీజేఐ ప్రమాణానికి విదేశీ బృందం రావడం ఇదే తొలిసారి
- నేడు రాష్ట్రపతి భవన్‌లో కార్యక్రమం

న్యూఢిల్లీ: భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆరు దేశాల నుంచి విదేశీ ప్రతినిధుల బృందం హాజరుకానుంది. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో నేపాల్, భూటాన్, శ్రీలంక, మారిషస్, కెన్యా దేశాల ప్రధాన న్యాయమూర్తులు పాల్గొననున్నారు. అలాగే మలేసియా నుంచి ఓ బృందం రానుంది. విదేశాలకు చెందిన ఐదుగురు సీజేలు, ఆరుగురు న్యాయమూర్తులతో పాటు వారి కుటుంబ సభ్యులు కలిపి మొత్తం 15 మంది అతిథులు హాజరుకానున్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విదేశీ బృందం రానుండటం ఇదే తొలిసారి. అలాగే వీరంతా భారత రాజ్యాంగ దినోత్సవం(నవంబరు 26న) కార్యక్రమం లోనూ పాల్గొంటారు.

**సూర్యకాంత్ నేపథ్యం ఇదీ..**

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్ లోని ప్రభుత్వ పీజీ కాలేజీలో డిగ్రీ చదువుకున్నారు. రోహ్‌తక్ లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి 1984లో లా డిగ్రీ అందుకున్నారు. అదే ఏడాది హిసార్ జిల్లా కోర్టులో న్యాయ వాదిగా ప్రాక్టీస్ ప్రారంభించిన ఆయన న్యాయ వాద వృత్తిలో అనతికాలంలోనే రాణించారు. 2000లో 38 ఏళ్ల వయసులో హరియాణా అడ్వకేట్ జనరల్‌గా నియమితు లయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టులో పలు రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సమర్థించిన తీర్పుతో సహా పలు ముఖ్యమైన నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. కాగా, దేశవ్యాప్తంగా వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న 5 కోట్లకు పైగా కేసుల పరిష్కారానికి కృషి చేయడం, వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా 'గేమ్ చేంజర్' మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడానికి సీజేఐగా అత్యంత ప్రాధాన్యం ఇస్తానని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. సోమవారం సీజేఐగా ప్రమాణం చేయనున్న నేపథ్యంలో తన నివాసంలో మీడియాతో ముచ్చటించారు. న్యాయమూర్తులు, తీర్పులపై ఆన్‌లైన్ ట్రోలింగ్ వంటి విషయాలు తనను ఎప్పుడూ కలవరపెట్టలే దన్నారు. సహేతుకమైన విమర్శలు ఎప్పుడూ ఆమోదయోగ్య మని అన్నారు.

**జస్టిస్ గవాయ్ తొలి బౌద్ధ సీజేఐ**

పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ న్యాయమూర్తుల నియామకంలో కీలక పాత్ర పోషించారు. సీజేఐగా దాదాపు తన 6 నెలల పదవీ కాలంలో ఎస్సీ కేటగిరికి చెందిన 10 మందిని, బీసీ కేటగిరి నుంచి 11 మందిని దేశంలోని వివిధ హైకోర్టులకు న్యాయమూర్తులుగా నియమించారు. సీజేఐగా సేవలు అందించినవారిలో జస్టిస్ గవాయ్ తొలి బౌద్ధుడు, రెండో దళితుడు కావడం విశేషం.

## హైదరాబాద్ వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

బహ్రెయిన్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు ఈ మెయిల్ పంపించారు. దీంతో అధికారులు అప్రమత్తమై విమానాన్ని దారి మళ్లించారు. బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ రావాల్సిన విమానాన్ని ముంబైకి దారి మళ్లించారు. అక్కడి అధికారులు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందులో బాంబులేదని తేల్చారు. దీంతో విమానాన్ని తిరిగి హైదరాబాద్‌కు పంపించారు. 154 మంది ప్రయాణికులు ఆందోళ నకు గురయ్యారు. చివరకు ఏదీ లేదని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు.



# స్కూల్ సమీపంలో పేలుడు పదార్థాలు

ఉత్తరాఖండ్‌లోని ఓ ప్రభుత్వ స్కూల్ సమీపంలో పేలుడు పదార్థాలు లభించడం కలకలానికి దారి తీసింది. అల్మోరా జిల్లాలోని దబారా గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 20 కేజీల బరువున్న 161 జిలెటిన్ స్టిక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడి పొదల్లో ఇవి లభించడంతో అప్రమత్తమైన పోలీసులు సమీప ప్రాంతాల్లో పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపడు తున్నారు. గురువారం సాయంత్రం స్కూలుకు సమీపంలో కొన్ని అనుమానాస్పద ప్యాకెట్స్‌ను గుర్తించిన ప్రిన్సిపాల్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీసు బృందాలు అక్కడకు చేరుకుని ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నా యి. అక్కడికి ఎవరూ రాకుండా ఆంక్షలు విధించా యి. బాంబ్ స్క్వాడ్స్, డాగ్ స్క్వాడ్స్ కూడా చేరుకున్నాయి. జిలెటిన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్న బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్స్ జిలెటిన్ స్టిక్స్‌ను సీల్ చేశాయి. సాధారణంగా వీటిని మైనింగ్ కార్యకలాపాల్లో భాగంగా రాళ్లను పేల్చేందుకు ఉపయోగిస్తారు. ఈ నేపథ్యంలో జిలెటిన్ స్టిక్స్‌ను ఆ గ్రామానికి ఎవరు తీసుకొచ్చారు? ఎందుకు తీసుకొచ్చారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



పేలుడు పదార్థాల చట్టం సెక్షన్ 4(ఏ), భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 288 కింద కేసు నమోదు చేసుకున్నారు. నాలుగు పోలీసు బృందాల సారథ్యంలో లోతైన దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఢిల్లీ పేలుడు ఘటనకు సంబంధించి హర్యానాలో 3 వేల కిలోల పేలుడు పదార్థాలు లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్‌లో కూడా పేలుడు పదార్థాలు లభించడం కలకలానికి దారి తీసింది. ఢిల్లీ పేలుడు అనంతరం పోలీసులు హై అలర్ట్‌లో ఉన్నారు. నగరాల్లో పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నారన్న అనుమానాల నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు.

# చండీగఢ్ బిల్లుపై తుది నిర్ణయం తీసుకోలేదు

**- కేంద్రం వివరణ**

న్యూఢిల్లీ: రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చండీగఢ్ పరిపాలనకు సంబంధించిన బిల్లు తీసుకువచ్చే ఆలోచన ఏదీ కేంద్రానికి లేదని హోమ్ మంత్రిత్వ శాఖ తెలిపింది. చండీగఢ్ చట్టాలను సులభతరం చేసే ప్రతిపాదన మాత్రమే కేంద్ర పరిశీలనలో ఉందని, అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకోలేదని వివరించింది. చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి తీసు కురావాలని కేంద్ర ప్రతిపాదనగా ఉంది. అయితే దీనిని పంజాబ్‌లోని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర తాజా వివరణ ఇచ్చింది. చండీగఢ్ పరిపాలనా నిర్మాణంలో మార్పులు చేసే ఆలోచన ఏదీ తమకు లేదని పేర్కొంది. చండీగఢ్ పరిపాలన, పంజాబ్, హరియాణాతో దాని సంబంధాల్లో ఎలాంటి మార్పులు చేసే





ఉద్దేశం లేదని పేర్కొంది. చండీగఢ్ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని అందరినీ సంప్రదించిన తర్వాతే ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామని వివరణ ఇచ్చింది. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించింది. కాగా, ప్రస్తుతం ఆర్టికల్ 240 కింద కేంద్రపాలిత ప్రాంతాలుగా అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, దాద్రా అండ్ నగర్ హవేలీ, డామన్ అండ్ దయ్యూ, పుదుచ్చేరి ఉన్నాయి. ప్రస్తుతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా గవర్నర్ ఉన్నారు.


# భారత ఉన్నత విద్యాకమిషన్‌లో మార్పులు

**నియంత్రణ సంస్థ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు: పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు**

న్యూఢిలీ: ఉన్నత విద్యా రంగంలో సమూల మార్పులు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సమీకృత ఉన్నత విద్య నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయనుంది. డిసెంబరు ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న పది బిల్లుల్లో ఇందుకు సంబంధించిన బిల్లు కూడా ఉండనుంది. ఇంతవరకు ఉన్న యూజీసీ, ఏఐసీటీఈ, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ)లను రద్దు చేసి వాటి స్థానంలో భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌ఈసీఐ)ని ఏర్పాటు చేయనుంది. ఇంతవరకు యూజీసీ నాన్ టెక్నికల్ విద్యా రంగాన్ని, ఏఐసీటీఈ సాంకేతిక విద్యా రంగాన్ని, ఎన్‌సీటీఈ ఉపాధ్యాయ విద్యారంగాన్ని చూసుకునేవి. ఇకపై ఈ మూడింటినీ హెచ్‌ఈసీఐ పర్యవేక్షించనుంది. వైద్య విద్య, న్యాయ విద్యలను




మాత్రం దీని పరిధిలోకి తీసుకొని రాలేదు. హెచ్‌ఈసీఐకి మూడు ప్రధాన బాధ్యతలను ప్రభుత్వం అప్పగించనుంది. నియంత్రణ, అక్రిడిషన్, వృత్తి ప్రమాణాలను నెలకొల్పడం వంటి కర్తవ్యాలను నిర్వహించనుంది. నాలుగో కర్తవ్యమైన నిధులు సమకూర్చడం హెచ్‌ఈసీఐ పరిధిలో ఉండదు. దీనిని సంబంధిత మంత్రిత్వ శాఖలు చూసుకుం టాయి. సెక్యూరిటీస్ మార్కెట్‌కు సంబంధించిన చట్టాలను ఏకీకృతం చేసి సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్ బిల్లు (ఎస్ఎంసీ)ను కూడా కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. సెబీ యాక్ట్-1992, డిపాజిటర్స్ యాక్ట్-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్ రెగ్యులేషన్ యాక్ట్-1956లను సమ్మిళితం చేసి కొత్త కోడ్‌ను రూపొందించనుంది.



## ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా గళం విప్పిన టీవీకే పార్టీ

ఢిల్లీ: తమిళనాడులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌రే వ్యతిరేకంగా తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీ గళం విప్పింది. 'సర్'ని నిలిపివేయాలంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఆ పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఇప్పటికే అధికార డీఎంకే పార్టీ సుప్రీంను ఆశ్రయించింది. టీవీకే వేసిన పిటిషన్ రేపు విచారణకు వచ్చే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలను సరిచేయడానికి, దొంగ ఓట్లను తొలగించడానికి ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇటీవల బీహార్ రాష్ట్రంలో సర్‌ను అమలు చేసిన సంగతి తెలిసిందే. బీహార్‌లో విజయవంతంగా అమలు చేసిన ఈ ప్రక్రియను దేశమంతా చేపట్టాలని ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. గతంలో బీహార్‌లో సర్ కారణంగా 68.66 లక్షల ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే సర్‌ను ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.

# భద్రతా మండలిలో సంస్కరణలు అనివార్యం

**-ఐబీఎస్ఏ డిజిటల్ ఇన్నోవేషన్ అలయెన్స్ ఏర్పాటు అవసరం**
**-భారత్,బ్రెజిల్, దక్షిణాఫ్రికా లీడర్ల సదస్సులో ప్రధాని మోదీ**



జొహన్నెస్‌బర్గ్: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సంస్కరణ అనేది ఇష్టం ఉన్నప్పుడు ఎంపిక చేసుకునేది కాదని, దీనిని అమలు చేయడం అవసరమని అన్నారు. ప్రపంచ పరిపాలనా వ్యవస్థలో సంస్కరణలు కావాలని భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికా ట్రోయికా స్పష్టమైన సందేశం ఇవ్వాలని సూచించారు. ఇండియా-బ్రెజిల్-సౌత్ ఆఫ్రికా లీడర్ల సదస్సును ఉద్దేశించి మోదీ ఆదివారం మాట్లాడుతూ ప్రపంచం ఛిన్నాభిన్నంగా విభజనకు గురవుతున్నట్టు కనిపిస్తున్న తరుణంలో ఐక్యత, సహకారం, మానవత్వ సందేశాని ౖ ఐబీఎస్ఏ ఇవ్వాలని పిలుపునిచ్చారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లుల డిసిల్వా ఈ సదస్సులో పాల్గొన్నారు. ఐబీఎస్ఏ ఎన్ఎస్ఏ స్థాయి సమావేశాన్ని సంస్థాగతం చేయడం ద్వారా ఇండియా-బ్రెజిల్-సౌత్ ఆఫ్రికా దేశాల మధ్య భద్రతా సహకారాన్ని పటిష్టం చేయాలని మోదీ ప్రతిపాదించారు. 'ఉగ్రవాదంపై పోరులో పరస్పర సమన్వయంతో మనం ముందుకు వెళ్లాలి. ఇలాంటి సీరియస్ అంశాల విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు' అని అన్నారు. మానవ కేంద్రీకృత అభివృద్ధిలో టెక్నాలజీ అనేది చాలా కీలకమని మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం 'ఐబీఎస్ఏ డిజిటల్ ఇన్నొవేషన్ అలయెన్స్' ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రతిపాదించారు. యూపీఏ, కోవిన్ వంటి హెల్త్‌ప్లాట్‌ఫాంలు, సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమాచారాన్ని పంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. 40 దేశాల్లో విద్య, ఆరోగ్య, మహిళా సాధికారత, సోలార్ ఎనర్జీ వంటి రంగాలకు ఐబీఎస్ఏ ఫండ్స్ సపోర్ట్‌గా నిలబడటం ప్రశంసనీయమని అన్నారు. వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయం (క్లైమేట్ రిసిలెంట్ అగ్రికల్చర్) కోసం ఐబీఎస్ఏ ఫండ్‌కు మోదీ ప్రతిపాదన చేశారు. సౌత్-సౌత్ కోఆపరేషన్‌ను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ చర్య ఉపకరిస్తుందని అన్నారు. ఐబీఎస్ఏ కేవలం మూడు దేశాల గ్రూప్ కాదని, మూడు ఖండాలు, మూడు ప్రజాస్వామ్య దేశాలు, మూడు కీలక ఆర్థిక వ్యవస్థలను కలిపే కీలకమైన వేదిక అని మోదీ అభివర్ణించారు. మిల్లెట్స్, ప్రకృతి వ్యవసాయం, డిజాస్టర్ రెసిలెన్స్, గ్రీన్ ఎనర్జీ, సంప్రదాయ ఔషధాలు, ఆరోగ్య భద్రత వంటి రంగాల్లో పరస్పరం సహకరించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. వచ్చే ఏడాది ఇండియాలో జరిగే 'ఐఏ ఇంపాక్ట్ సమ్మిట్'కు హాజరు కావాలని ఐబీఎస్ఏ నేతలను మోదీ ఆహ్వానించారు.




## ఐర్లాండ్ వాసులకు నిద్రలేకుండా చేసిన సింహం..

**- తీరా అసలు విషయం తెలిసి షాక్**
**- న్యూ ఫౌండ్‌ల్యాండ్ కుక్కగా గుర్తింపు**

క్రూరమృగాలను దగ్గరగా చూస్తే ఎవరికైనా గుండె కొట్టుకోవడం ఒక్క క్షణం ఆగిపోతుంది. సింహం లేదా పులి తిరుగుతోందంటే అందరూ భయం భయంగానే గడుపుతారు. అలాంటిది నిర్మానుష్య ప్రదేశంలో బైక్ లేదా కారు మీద వెళ్తున్నప్పుడు సింహం ఎదురొస్తే మీకు ఎలా అనిపిస్తుంది. తాజాగా ఐర్లాండ్ ప్రజలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. అయితే అసలు విషయం తెలుసుకుని అందరూ నవ్వుకున్నారు. ఐర్లాండ్‌లోని కౌంటీ క్లేర్‌లోని మౌంట్‌షానన్ ప్రాంతానికి చెందిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ వీడియోలో అచ్చం సింహంలాంటి ఒక జంతువు ఓ ట్రక్ డ్రైవర్‌కు రోడ్డుపై కనిపించింది. వెంటనే ఆ ట్రక్ డ్రైవర్ ఆగిపోయి వీడియో తీసి దానిని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. చెట్ల మధ్యకు ఆ సింహం వెళుతున్నట్టు ఆ వీడియో చూస్తే అర్థమవుతోంది. 'ఐర్లాండ్‌లో సింహం స్వేచ్ఛగా తిరుగుతోందా' అంటూ అందరూ ఆశ్చర్యపోయారు. ఈ వీడియో వైరల్ కాగానే స్థానికులు హడలి పోయారు. ఇది జూ నుంచి తప్పించుకున్న సింహం అంటూ చాలా మంది కామెంట్లు చేశారు. ఆ వీడియో ఆధారంగా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. కొన్ని గంటల్లోనే ఐరిష్ పోలీసులు, అటవీ అధికారులు రంగంలోకి దిగారు). చివరకు ఆ ట్రక్ డ్రైవర్‌కు కనిపించిన జంతువును పట్టుకున్నారు. నిజానికి అది సింహం కాదు. 'మౌస్' అని పిలిచే న్యూ ఫౌండ్‌ల్యాండ్ కుక్క అని తేల్చారు. అది చూడడానికి దాదాపు సింహంలాగానే ఉంటుంది. ఆ జంతువు సింహం కాదని

# సింథటిక్ డ్రగ్స్ మహా ప్రమాదం

**- ప్రపంచ ఉగ్రవాదానికి దాంతోనే ఊపిరి**
**- రెండింటి ఆర్థిక మూలాలనూ దెబ్బతీయాలి**
**- అందుకు ప్రపంచదేశాలు కలిసి పని చేయాలి**
**- జీ20 సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు**




జోహెన్నెస్‌బర్గ్: ఉగ్రవాదం-మాదకద్రవ్యాల వెన్ను విరిచేందుకు జీ-20 ఉమ్మడిగా కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఫెంటానిల్ లాంటి సింథటిక్ డ్రగ్స్ సరఫరా, వినియోగం శరవేగంగా విస్తరిస్తోందని, ఉగ్రవాదానికి ఇంధనంగా పనిచేస్తున్న ఈ సమస్యను సత్వరమే అరికట్టాల్సి ఉందని చెప్పారు. ఫెంటానిల్ లాంటి సింథటిక్ డ్రగ్స్ వల్ల ప్రజారోగ్యం దెబ్బతినడమే కాకుండా, సమాజంలో సుస్థిరత ప్రమాదంలో పడుతుందని, ప్రపంచ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఇక్కడ జీ20 సదస్సులో ప్రసంగించారు. ఉగ్రవాదం-మాదకద్రవ్యాల నెట్‌వర్క్ వెన్ను విరిచేందుకు జీ20 దేశాల ఆర్థిక, పాలన, భద్రత వ్యవస్థలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నెట్‌వర్క్ మధ్య నిధుల సరఫరా జరగకుండా చూడాలని, ఉగ్రవాద సంస్థలకు ఫండింగ్ అందకుండా చూడాలని పిలుపునిచ్చారు. ప్రపంచదేశాలన్నీ కలిసికట్టుగా పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సదస్సులో మోదీ నాలుగు అంశాలను ప్రతిపాదించారు. అందులో ఉగ్రవాదం-మాదకద్రవ్యాల నెట్‌వర్క్ మొదటి అంశం. ప్రపంచంలోని అన్ని జాతుల జీవన విధానాల్లోని ప్రత్యేకతను కాపాడుకుంటూ తర్వాతి తరాలకు అందించే విషయంలోనూ ప్రపంచ దేశాలు శ్రద్ధ చూపాలన్నారు. ఆఫ్రికా దేశాల ప్రజల నైపుణ్యాన్ని ప్రపంచ అవసరాలకు తగ్గట్లుగా పెంపొందించే శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. భారత్ పది లక్షల మంది ఆఫ్రికన్ నిపుణులను తయారుచేసే బాధ్యతను తీసుకుంటుందని చెప్పారు. జీ20 దేశాలు ప్రకృతి విపత్తులు, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధంగా అంతర్జాతీయ ఆరోగ్య రక్షణ వ్యవస్థలను రూపొందించాలని కోరారు. సూడాన్, కాంగో, పాలస్తీనా, ఉక్రెయిన్‌లలో శాంతి కోసం భారతదేశం పని చేస్తుందని ప్రకటించారు. శుక్రవారం రాత్రి ఆయన జోహెన్నెసబర్గ్‌లో ప్రవాస భారతీయులను కలిశారు. శనివారం బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గూటెర్‌సతో సమావేశం అయ్యారు. ఆస్ట్రేలియా, కెనడా ప్రధానమంత్రులతో ఒకేసారి సమావేశమయ్యారు.

**అమెరికా అడ్డుకున్నా...**

జీ20 దేశాధినేతల సమావేశంలో శనివారం ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ తీర్మానాన్ని అడ్డుకొనేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అమెరికా జీ20లో సభ్యురాలైనా ఈ సమావేశానికి రాలేదు. దక్షిణాఫ్రికాలోని తెల్లజాతి రైతుల మీద ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి అమెరికాకు నచ్చడం లేదు. పైగా జీ20 తీర్మానంలోని భాష అమెరికాకు అభ్యంతరకరంగా ఉంది. ఈ కారణంగా జీ20 సదస్సుకు వెళ్లొద్దని అమెరికా ప్రతినిధులను ట్రంప్ ఆదేశించారు. జీ 20 తీర్మానం ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలకు భారంగా మారిన కాంగో, పాలస్తీనా, ఉక్రెయిన్ తదితర యుద్ధాలను, అంతర్యుద్ధాలను పరిష్కరించేందుకు జీ20 దేశాలు చొరవ తీసుకుంటాయి. పర్యావరణ సమస్య మీద శాస్త్రీయ డేటా ఉన్నప్పటికీ దాన్ని ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. జీ20 దేశాలు మాత్రం డేటా మీద విశ్వాసాన్ని ఉంచి నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తాయి. వర్ధమాన దేశాల అప్పుల సమస్య పరిష్కారానికి కూడా మార్గాలను అన్వేషిస్తాయి. వర్ధమాన దేశాలను కేవలం ఖనిజం ఎగుమతి దేశాలుగా మాత్రమే చూడకుండా వెలికితీసే దేశంలోనే విలువను జోడించే ప్రయత్నం చేస్తారు.

# అమెరికా మాజీ అధ్యక్షుడికి గ్రహాంతర జీవుల సమాచారం

న్యూయార్క్ పోస్ట్ విడుదల చేసిన ఓ డాక్యుమెంటరీలో గ్రహాంతర జీవుల ప్రస్తావన వచ్చింది. వాటికి సంబంధించిన సమాచారం అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ బుష్ సీనియర్‌కు కూడా తెలుసని అందులో పేర్కొన్నారు. 1964లో న్యూమెక్సికోలోని హెూలోమన్ ఎయిర్ ఫోర్స్ బేస్ లోని సిబ్బంది గ్రహాంతరవాసులను ప్రత్యక్షంగా చూశారట. అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ బుష్ సీనియర్ అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో (1976-77) గ్రహాంతర వాసులకు సంబంధించిన నివేదికను హెూ లోమన్ ఎయిర్ ఫోర్స్ బేస్ అధికారులు ఆయనకు అందించినట్లు న్యూయార్క్ పోస్ట్ నివేదిక పేర్కొంది. అయితే దీనికి సంబంధించిన భౌతిక ఆధారాలు ప్రస్తుతం అందుబాటులో లేవని తెలిపింది. న్యూయార్క్ పోస్ట్ విడుదల చేసిన 'ది ఏజ్ ఆఫ్ డిస్ క్లోజర్ అనే డాక్యుమెంటరీలో ఎరిక్ డేవిస్ అనే ఖగోళ భౌతిక శాస్త్రవేత్త ఈ విషయాన్ని వెల్లడించారు. 2003లో తాను జార్జ్ బుష్ సీనియర్ తో సమావేశమైనప్పుడు ఆయన స్వయంగా తనకీ విషయం చెప్పినట్లు పేర్కొన్నారు.

నివేదిక ప్రకారం.. మూడు అంతరిక్ష నౌకలు హెూలోమన్ ఎయిర్ ఫోర్స్ బేస్ సమీపానికి వచ్చాయి. వాటిలో ఒకటి కిందకు దిగింది. అందులో నుంచి ఓ



గ్రహాంతర వాసి కిందకు వచ్చి వైమానిక దేశం సిబ్బందితో మాట్లాడడానికి ప్రయత్నించినట్లు అధికారులు బుష్‌కు సమాచారం ఇచ్చారని ఎరిక్ డేవిస్ వెల్లడించారు. అయితే మిగితా విషయాలేవీ బుష్ తనతో చెప్పలేదని.. ఇతరులతోనూ చర్చించలేదని అన్నారు. గ్రహాంతర వాసులకు సమీపంగా వెళ్లిన సిబ్బందికి కాలిన గాయాలు, అంతర్గత మచ్చలు ఏర్పడినట్లు స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో రోగనిరోధక శాస్త్రవేత్త, క్యాన్సర్ పరిశోధకుడు గ్యారీ నోలన్ నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికతో గ్రహాంతర జీవులపై మరోసారి చర్చ మొదలైంది.

# రెండోరోజూ సఫారీలదే ఆధిపత్యం




## ముత్తుసామి సెంచరీ, 489 ఆలవుట్ - భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 9/0

భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో రెండో రోజు ఆదివారం కూడా దక్షిణాఫ్రికా ఆధిపత్యమే కొనసాగింది. ఓవర్‌నైట్ స్కోరు 247/6తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆ జట్టు 489 పరుగులకు ఆలౌటైంది. 25తో ఆటను కొనసాగించిన ముత్తుసామి (109: 206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సులు) సెంచరీ చేశాడు. తొమ్మిదో స్థానంలో వచ్చిన మార్కో యాన్సెన్ (93, 91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సులు) భారీ ఇన్నింగ్స్ ఆడాడు. కైల్ వెరినె (45: 122 బంతుల్లో) రాణించాడు. తొలి రోజు ట్రిస్టన్ స్టబ్స్ (49), తెంబా బావుమా (41), మార్క్రమ్ (38), రికెల్టన్ (35) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 4, రవీంద్ర జడేజా, సిరాజ్, బుమ్రా రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 6 ఓవర్లు మాత్రమే. ఆడింది. ఆట ముగిసే సమయానికి భారత్ 9/0 స్కోరుతో నిలిచింది. యశస్వి జైస్వాల్ (7), కేఎల్ రాహుల్ (2) క్రీజులో ఉన్నారు.

రెండో ఆటలో తొలి రెండు సెషన్లలో దక్షిణాఫ్రికా పూర్తి ఆధిపత్యం చలాయించింది. ఫస్ట్ సెషన్లో వికెట్ నష్టపోకుండా 69 పరుగులు చేసిన సఫారీలు.. టీ విరామ సమయానికి 316/6తో నిలిచారు. రెండో సెషన లో దక్షిణాఫ్రికా బ్యాటర్లు దూకుడుగా ఆడారు. కైల్ వెరినె వికెట్‌ను కోల్పోయినప్పటికీ 112 రన్స్ చేశారు. తర్వాత క్రీజులోకి వచ్చిన యాన్సెన్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. ముత్తుసామి కూడా జోరు పెంచడంతో 428/7తో సౌతాఫ్రికా లంచ్ బ్రేక్ కు వెళ్లింది. ఆఖరి సెషన్ మొదలయ్యాక సెంచరీ హీరో ముత్తుసామిని సిరాజ్ వెనక్కి పంపి 97 పరుగుల భాగస్వామ్యానికి (106 బంతుల్లో) తెరదించాడు. తర్వాత యాన్సెన్ మరింత దూకుడుగా ఆడాడు. జడేజా బౌలింగ్లో రెండు సిక్సులు, సిరాజ్ బౌలింగ్లో ఫోర్, సిక్స్ బాదాడు. ఈ క్రమంలో హార్మర్ (5)ని బుమ్రా ఔట్ చేశాడు. సెంచరీ చేసేలా కనిపించిన యాన్సెన్‌ను కుల్‌దీప్ క్లీన్ బౌల్డ్ చేయడంతో దక్షిణాఫ్రికా ఆలౌటైంది.

### కుల్‌దీప్‌పై పంత్ ఫైర్

రెండో టెస్టులో టీమిండియా కెప్టెన్ రిషబ్ పంత్ సహనాన్ని కోల్పోయాడు. రెండో రోజు ఆట సందర్భంగా స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌పై పంత్ సీరియస్ అయ్యాడు. కుల్‌దీప్ తన ఓవర్ ప్రారంభించడానికి ఎక్కువ సమయం తీసుకోవడంతో పంత్ అసహనం వ్యక్తం చేశాడు. అయితే పంత్ కోపానికి అర్థం వుంది. ఎందుకంటే ఐసీసీ కొత్తగా తీసుకొచ్చిన క్లాక్ రూల్ ప్రకారం.. ఒక ఓవర్ ముగిసిన 60 సెకన్లలోపల తదుపరి ఓవర్‌ను ఆరంభించాల్సి ఉంటుంది. ఆలస్యమైతే ఫీల్డింగ్ టీంకు రెండు హెచ్చరికలు ఇస్తారు. మూడవసారి ఆలస్యమైతే బ్యాటింగ్ చేసే జట్టుకు ఐదు పెనాల్టీ పరుగులు కలుపుతారు. ఈ హెచ్చరికలు ప్రతి 80 ఓవర్లకు రీసెట్ అవుతాయి. ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో కూడా పంత్‌కు ఇదే విషయంపై అంపైర్ వార్నింగ్ ఇచ్చాడు. రెండో రోజు ఆటలో 88వ ఓవర్‌ను సమయానికి ప్రారంభించనందుకు పంత్‌కు అంపైర్ రెండోసారి వార్నింగ్ ఇచ్చాడు. అదే మూడో సారి ఇదే సమస్యపై హెచ్చరిక వస్తే భారత్ ఐదు పరుగులను పెనాల్టీగా సౌతాఫ్రికాకు ఇవ్వాల్సి ఉంటుంది.

ఈ క్రమంలోనే కుల్‌దీప్‌పై పంత్ ఫైరయ్యాడు. 30 సెకన్ల టైమర్ ఉంది.. ఇంట్లో ఆడుతున్నాను అనుకున్నావా ఏంటి.. త్వరగా ఒక బంతి వేయి.. కుల్‌దీప్ ఇది నీకు రెండోసారి హెచ్చరిక.. అని పంత్ గట్టిగా చెప్పాడు. ఇదంతా స్టంప్ మైక్‌లో రికార్డు అయింది.

## సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ టీమిండియా కెప్టెన్‌గా రాహుల్

**- రుతురాజ్‌కు చోటు**




దక్షిణాఫ్రికాతో జరగబోయే వన్డే సిరీస్ కోసం భారత జట్టును ఆదివారం ప్రకటించారు సెలక్టర్లు. రోహిత్ శర్మ తర్వాత పూర్తిస్థాయి కెప్టెన్‌గా పగ్గాలందుకున్న శుభ్‌మన్ గిల్.. సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో మెడనొప్పి కారణంగా ఈ సిరీస్ నుంచి అర్ధంతరంగా తప్పుకున్నాడు. దీంతో వన్డే సిరీస్ కోసం గిల్ స్థానంలో నూతన సారథిగా కేఎల్ రాహుల్‌కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించింది. తొలుత రోహిత్ శర్మకే మరోసారి ఆ ఛాన్స్ దక్కుతుందని అందరూ భావించారు. కానీ చివరకు రాహుల్ ఆ అవకాశాన్ని దక్కించుకున్నాడు. వికెట్ కీపర్ రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

సౌతాఫ్రికాతో ప్రస్తుతం రెండో టెస్ట్ ఆడుతోన్న టీమిండియా.. ఆ తర్వాత మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా సఫారీలో తలపడనుంది. ఈ నెల 30న.. రాంచీ(జార్ఖండ్) వేదికగా తొలి వన్డే, డిసెంబర్ 3న.. రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)లో రెండో వన్డే జరగనుండగా.. డిసెంబర్ 6న జరిగే మూడే వన్డేకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనుంది. నవంబర్ 30న ప్రారంభమయ్యే వన్డే సిరీస్ కోసం.. ఇటీవల దక్షిణాఫ్రికా-ఏతో మూడు అనధికార వన్డేల సిరీస్‌లో రాణించిన రుతురాజ్ గైక్వాడ్‌ను జట్టులోకి తీసుకున్నారు. అక్షర్ పటేల్‌ను తప్పించి రవీంద్ర జడేజాకు చోటు కల్పించారు. రిషబ్ పంత్‌ని కూడా జట్టులోకి తీసుకున్నారు. పేసర్లు సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి విశ్రాంతి ఇచ్చారు. గత నెల చివరలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతను ఈ సిరీసు అందుబాటులో లేడు. ఈ క్రమంలో తిలక్ వర్మకు అవకాశం దక్కింది.

**వన్డే సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు ఇదే:**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్‌కీపర్), రిషబ్ పంత్ (వికెట్‌కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్

### రెండు రోజుల్లోనే ముగిసిన టెస్ట్..

# ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డుకు భారీ నష్టం




ఘన విజయం సాధించామని ఆనందపడాలో.. ఆర్థికంగా జరిగిన నష్టానికి బాధపడాలో తెలియని స్థితిలో ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఉంది. యాషెస్ సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇంగ్లాండ్ పై 8 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ట్రావిస్ హెడ్ విధ్వంసకరమైన బ్యాటింగ్‌తో మ్యాచ్ రెండో రోజే ముగిసింది. దీంతో ఐదు మ్యాచుల యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి టెస్టులో ఆస్ట్రేలియా విజయం సాధించడం సంతోషమే అయినప్పటికీ.. మరోవైపు ఆసీస్ బోర్డుకు మాత్రం భారీ నష్టాన్ని తీసుకొచ్చింది. తొలి టెస్టు రెండు రోజుల్లోనే ముగియడంతో ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డుకు ఆదాయ పరంగా భారీ నష్టాన్ని చూసింది. గార్డియన్ పత్రిక నివేదిక ప్రకారం.. రెండు రోజుల్లో ఆట ముగియడంతో ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు 3 మిలియన్ల ఆస్ట్రేలియన్ డాలర్లు నష్టాన్ని చవిచూస్తోంది. పెర్త్ టెస్టులో మొదటి రెండు రోజుల్లో రికార్డు స్థాయిలో 101,514 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. తొలి రోజు(శుక్రవారం) 51,531 మంది, రెండో రోజు(శనివారం) 49,983 మంది హాజరయ్యారు. 3, 4వ రోజుల్లో కూడా ఇదే విధంగా ఉంటుందని క్రికెట్ ఆస్ట్రేలియా అంచనా వేసింది. కానీ బౌలింగ్‌లో మిచెల్ స్టార్క్, బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ ఆట ముందుగానే ముగిసేలా చూశారు. దీంతో ఆదివారం, సోమవారం మ్యాచ్ చూసేందుకు టికెట్ బుక్ చేసుకున్న వారికి నిరాశే ఎదురైంది.

శనివారం మ్యాచ్ ముగిసిన అనంతరం సెవెన్ నెట్‌వర్క్ టీవీతో ట్రావిస్ హెడ్ మాట్లాడుతూ.. ప్రేక్షకులకు క్షమాపణలు తెలిపాడు. ఆదివారం టికెట్ బుక్ చేసుకున్న ప్రేక్షకులు తనను క్షమించాలని కోరాడు. మరోవైపు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు రీఫండ్ పాలసీ ప్రకారం.. మిగిలిన మూడు రోజులకు టిక్కెట్లను ఇప్పటికే బుక్ చేసుకున్న వారి వారి డబ్బులుకి తిరిగి చెల్లించనుంది. ఈ విధంగా రెండు రోజుల్లోనే ఆట ముగియడంతో, మూడు రోజుల ఆటకు సంబంధించిన భారీ రెవెన్యూను ఆస్ట్రేలియా బోర్డు కోల్పోయింది. ఈ విధంగా మ్యాచ్ గెలిచిన ఆస్ట్రేలియా.. ఆర్థికంగా మాత్రం భారీ నష్టం చేకూరిందని నిపుణులు చెబుతున్నారు.

## కేరళ జట్టు కెప్టెన్‌గా సంజు శాంసన్



టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ సంజూ శాంసన్ కేరళ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని కేరళ క్రికెట్ అసోసియేషన్(కేసీఏ) ఆదివారం వెల్లడించింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025-26 కోసం కేసీఏ తమ జట్టును ప్రకటించింది. టీ20 ప్రపంచకప్-2026 సన్నాహకంగా ఈ దేశవాళీ టోర్నీని ఉపయోగించుకోవాలని శాంసన్ భావిస్తున్నాడు. అయితే ఈ టోర్నీ మొత్తానికి సంజూ అందుబాటులో ఉండకపోవచ్చు. అతడు కేవలం గ్రూపు స్టేజిలో మాత్రమే ఆడనున్నాడు.

నవంబర్ 26 నుంచి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ దేశవాళీ టోర్నీ లీగ్ గ్రూపు దశ మ్యాచ్‌లు డిసెంబర్ 8తో ముగుస్తాయి. అనంతరం డిసెంబర్ 9 నుంచి భారత్, సౌతాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. టీ 20 సిరీస్ ఆడే జట్టులో సంజూ చోటు దక్కిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సంజూ స్థానంలో కేరళ జట్టు కెప్టెన్‌గా మహ్మద్ ఇమ్రాన్ వ్యవహరించనున్నాడు. కేరళ తమ తొలి మ్యాచ్‌లో నవంబర్ 26న లక్నో వేదికగా యూపీతో తలపడనుంది. కేరళ జట్టులో రోహన్ ఎస్ కున్నుమ్మల్, మహ్మద్ అజరుద్దీన్ వంటి విధ్వంసకర ప్లేయర్లు ఉన్నారు.

**కేరళ జట్టు:**

సంజూ శాంసన్ (కెప్టెన్), రోహన్ కున్నుమ్మల్, మహ్మద్ అజారుద్దీన్, అహమ్మద్ ఇమ్రాన్ (వైస్ కెప్టెన్), విష్ణు వినోద్, నిధీష్, ఆసిఫ్, అఖిల్ స్కారియా, బిజు నారాయణన్ ఎన్, అంకిత్ శర్మ, కృష్ణ దేవన్, అబ్దుల్ బాజిత్ పిఎ, షరపుద్దీన్ ఎన్ఎమ్, సిబిన్ వి, ప్రసాద్, సల్మాన్ నిజార్

## స్మృతి మంధాన పెళ్లి వాయిదా

భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. వివాహ వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే ఆయనను సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెళ్లిని వాయిదా వేస్తున్నట్టు మందాన తెలిపినట్లు ఆమె మేనేజర్ ప్రకటించారు. వాస్తవానికి ఆదివారం వారి వివాహం జరగాల్సి ఉండగా ఆఖరి నిమిషంలో వాయిదా పడింది. మందాన తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను సాంగ్లీలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తనకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని మంధాన స్పష్టంగా చెప్పింది. అందుకే పెళ్లిని నిరవధికంగా వాయిదా వేయాలని నిర్ణయం తీసుకుందని మంధాన మేనేజర్ తుహిన్ మిశ్రా పేర్కొన్నారు. కొన్ని రోజుల కిందటే మంధాన వివాహ వేడుకలు మొదలయ్యాయి. మెహందీ, హల్దీ, సంగీత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భారత మహిళా క్రికెటర్లు జెమీమా రోడ్రిగ్స్, రాధా యాదవ్, షెఫాలీ వర్మ, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ పాల్గొని సందడి చేశారు.

# మొదలైన ప్రభాస్ 'స్పిరిట్'

ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కనున్న 'స్పిరిట్' సినిమా ఆదివారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు. భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్ సంస్థలు నిర్మిస్తున్న చిత్రమిది. సినిమా ప్రకటించిన నాలుగేళ్ల తరువాత ఈ సినిమా పట్టాలెక్కింది ఇందులో ప్రభాస్ సరసన త్రిప్తి డ్రిమి నటించనున్నారు. పూజా కార్యక్రమాల్లో భూషన్ కుమార్, త్రిప్తి డిమ్రి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సినిమాని ఎప్పుడో అనౌన్స్ చేసినప్పటికీ సెట్స్‌పైకి వెళ్లడం ఆలస్యమవుతూ వచ్చింది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. ప్రకాశ్ రాజ్, వివేక్ ఒబెరాయ్, తదితరులు కీలక పాత్రలు




పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని భారతీయ భాషలతోపాటు జపనీస్, కొరియన్, మాండరిన్ భాషల్లోనూ విడుదల చేయనున్నారు.. విజువల్స్ లేకుండా కేవలం ఆడియోతో క్రియేట్ చేసిన 'స్పిరిట్ టీజర్ సినిమాపై మరిన్ని అంచనాలు పెంచింది. టీ- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ బ్యానర్లలో ప్రణత్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడు.

# వెనక్కి తగ్గిన బైకర్?



శర్వానంద్ హీరోగా నటిస్తున్న చిత్రం 'బైకర్'. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రం కోసం శర్వానంద్ తనను తాను పూర్తిగా మార్చుకున్నాడు. కఠినమైన డైట్‌తో బాగా సన్నబడి కుర్రాడిలా కనిపిస్తున్నాడు. బైక్ ఛేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 6న రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం విడుదల వెనక్కి వెళ్తుందని తెలిసింది. అందుకు రెండు కారణాలని వినిపిస్తోంది. ఇందులో రేసింగ్ సీన్స్ ఎక్కువశాతం వీఎఫ్ఎక్స్‌లో చేయాల్సి రావడం, ఆ వర్క్ ఇంకా పూర్తి కాకపోవడం ఒక కారణమైతే, డిసెంబర్ 5న బాలయ్య నటించిన అఖండ 2 చిత్రం విడుదల కానుంది. ఆ సినిమాకు ఉన్న బజ్ గురించి తెలిసిందే! ఒకరోజు తేడాతో రెండు సినిమాలు రానుండడంతో బైకర్ రిలీజ్ పై సందిగ్ధత నెలకొంది. ఒక్క రోజు గ్యాప్‌తో బాక్సాఫీస్ దగ్గర పోటీకి శర్వా ధైర్యం చేస్తాడా అన్నది ఇప్పుడు చర్చగా మారింది. ఫిల్మ్ వర్గాల సమాచారం మేరకు బైకర్ రిలీజ్ వారం రోజులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందని తెలిసింది. ఏం జరుగుతోందనేది చూడాలి. ఈ చిత్రంలో రాజశేఖర్ కీలక పాత్ర పోషించారు.

# 'వృషకర్మ'గా నాగచైతన్య

నాగచైతన్య హీరోగా కార్తిక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్‌సీ 24 వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ మూవీ టైటిల్‌ను ఆదివారం అధికారికంగా ప్రకటించారు. చైతన్య ఫస్ట్‌లుక్‌తో కూడిన టైటిల్ పోస్టర్‌ను సూపర్‌స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియాలో విడుదల చేశారు. చైతన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ బాగుందన్నారు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా పేరు 'వృషకర్మ'గా ఖరారు చేశారు.

వృషకర్మ అంటే కార్యసాధకుడు అని అర్థం. విరూపాక్షలాంటి హిట్ తర్వాత కార్తిక్ దండు దర్శకత్వం వహిస్తుండటం, సుకుమార్ రైటింగ్స్ సంస్థ నిర్మాణంలో భాగం కావడం, కథా నేపథ్యం.. ఇలా పలు అంశాల పరంగా ఈ సినిమాపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. విజువల్స్‌కు అధిక ప్రాధాన్యం ఉందని ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియో తెలియజేసింది. ఇందులో ట్రెజర్



హంటర్‌గా నాగచైతన్య సాహసాలు చేయనున్నారు. ఆయన సరసన మీనాక్షీ చౌదరి నటిస్తున్నారు.

# అనిల్.. ఎంతో ప్రత్యేకం!



దర్శకుడు అనిల్ రావిపూడికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు కురిపించారు. సెట్స్‌లో స్నేహపూర్వకంగా ఉండే ఆయన తీరు, ఫిల్మ్ మేకింగ్ స్టయిల్ ప్రతి క్షణాన్ని ప్రత్యేకం చేశాయని కొనియాడారు. అనిల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ చిరంజీవి ఈ పోస్టు పెట్టారు. 2026 సంక్రాంతికి థియేటర్లలో.. అనిల్‌తో.. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా బృందంతో పండగను సెలబ్రేట్ చేసుకునేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని అన్నారు. ఈ మేరకు అనిల్‌తో కలిసి దిగిన ఫొటో పంచుకున్నారు. అందులో.. దర్శకుడికి చిరు పుష్పగుచ్ఛం అందిస్తూ కనిపించారు. వారితోపాటు చిరంజీవి కుమార్తె, నిర్మాత సుస్మిత, మరో ప్రొడ్యూసర్ సాహు గారపాటి, ఆయన భార్య ఉన్నారు.

చిరంజీవి హీరోగా అనిల్ రూపొందిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' షూటింగ్ దశలో ఉంది. అనిల్ మార్క్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నయనతార హీరోయిన్. ప్రముఖ నటుడు వెంకటేష్ అతిథి పాత్రలో సందడి చేయనున్నారు. ఈ చిత్రంలోని తొలిపాట 'మీసాల పిల్ల' విడుదలైన నాటి నుంచే ట్రెండింగ్‌లో నిలిచింది. లిరికల్ వీడియోకు యూట్యూబ్‌లో ఇప్పటి వరకూ 65 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి.


# 'ఎంబీ 50'లో ప్రముఖుల సందడి

ప్రముఖ నటుడు మోహన్‌బాబు ఇండస్ట్రీలోకి వచ్చి 50 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా 'ఎంబీ 50' పేరిట హైదరాబాద్‌లో శనివారం రాత్రి వేడుక నిర్వహించారు. సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై.. మోహన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, నటులు రజనీకాంత్, బ్రహ్మానందం, జాకీ ష్రాఫ్, శరత్ కుమార్, నాని, గోపీచంద్, సందీప్ కిషన్, నిర్మాతలు సురేష్ బాబు, అల్లు అరవింద్, తదితరులు పాల్గొన్నారు. వేడుకకు సంబంధించిన పలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 1975లో వచ్చిన స్వర్గం నరకం'తో మోహన్‌బాబు హీరోగా పరిచయమయ్యారు. ఆ ఏడాది



నవంబరు 22న ఆ చిత్రం విడుదలైంది. మోహన్‌బాబు హీరోగానే కాకుండా ప్రతినాయకుడిగా, సహాయ నటుడిగా ప్రేక్షకులను అలరించారు. అత్యధిక (దాదాపు 75) చిత్రాలు నిర్మించిన నటుడిగానూ ఘనత సాధించారు. సినిమా రంగంలో ఆయన చేసిన సేవకిగానూ పద్మశ్రీ పురస్కారంతో పాటు పలు గౌరవాల్ని సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం నాని హీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్'లో విలన్‌గా నటిస్తున్నారు.

# బాబా.. మీరిచ్చిన పేరుతోనే జీవిస్తున్నా!



సత్యసాయి శతజయంతి సందర్భంగా టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఆయనను స్మరించుకున్నారు. నెలల వయసులో తనకు విజయ్ సాయి అని ఆయన నామకరణం చేశారని గుర్తు చేసుకున్నారు. అదే పేరుతో తాను ప్రతి రోజూ జీవిస్తున్నానని తెలిపారు. నాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ ప్రపంచానికి దూరంగా మాకు విద్యను, ఎన్నో జ్ఞాపకాలను అందించిన వాతావరణాన్ని కల్పించారని ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. మేమందరం ప్రతిరోజూ మీ గురించి ఆలోచిస్తాం. ముఖ్యంగా మంచి, చెడు సమయాల్లో, మీ నుంచి మేము చాలా నేర్చుకున్నాం. మా జీవితాల్లో వచ్చిన మార్పును తెలుసుకున్నాం. ప్రపంచానికి ఇవ్వడానికి మేము చేయగలిగిన విధంగా మాలో శక్తిని నింపారు. మీకు 100వ పుట్టినరోజు శుభాకాంక్షలు.. మీరు మాతో పాటే ఎప్పటికీ జీవించే ఉంటారు.. అని రాసుకొచ్చారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి పాఠశాలలోనే విజయ్ దేవరకొండ విద్యాభ్యాసం చేసిన సంగతి తెలిసిందే. 'పుట్టపర్తి సాయి దివ్య కథ పేరుతో రూపొందించిన టీవీ సీరియల్లోనూ ఆయన కనిపిస్తారు.

# వాళ్లు మా అమ్మను తిరిగి తీసుకురాగలరా?

నటి హేమ తల్లి కోళ్ల లక్ష్మీ ఇటీవలే మృతి చెందిన విషయం తెల్సిందే. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె రాజోలులో కన్నుమూసింది. తల్లి మరణంతో హేమ కృంగిపోయింది. ఆమె తల్లి మరణానికి తప్పుడు వార్తలు ప్రచారం చేసినవారే కారణమని హేమ ఎమోషనల్ అయ్యింది. ఫేక్ న్యూస్ స్ప్రెడ్ అవ్వడం వలనే తన తల్లి మరణించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. గతేడాది బెంగళూరులో ఒక రేవ్ పార్టీలో హేమ డ్రగ్స్ తీసుకుంటూ దొరికిపోయింది. అయితే అందులో తాను లేను అని, నిజం నిలకడ మీద తెలుస్తుందని హేమ చెప్పుకుంటూ వచ్చింది. కోర్టులో కేసు కూడా సాగుతూ వచ్చింది. ఇటీవలే ఆమెకు కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. హేమ నిర్దోషిగా బయటకు వచ్చింది. అయితే ఆ కేసు నుంచి బయటపడినా.. ఆ ఆనందం లేదుని, తన తల్లికి ఈ విషయం చెప్పడానికి కూడా ఆమె లేదని హేమ వాపోయింది. ఈ ఫేక్ న్యూస్ వలనే నా తల్లి చనిపోయింది. నేను నిర్దోషిని అని చెప్తూనే వస్తున్నా.. కొన్ని మీడియా ఛానల్స్ నన్ను దోషిని చేసి ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేశాయి. ఆ వార్తలు విని మా అమ్మ ఆరోగ్యం పాడైంది. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్ మా అమ్మ తట్టుకోలేకపోయింది. నా



గురించి ఎంతో బాధపడింది. ఎన్నోసార్లు ఇలాంటి ఫేక్ వార్తలు ప్రచారం చేయకండి అని చెప్పాను. వినలేదు. ఇప్పుడు కోర్టు నన్ను నిర్దోషి అని చెప్పింది. కానీ, ఇప్పుడు మా అమ్మ లేదు. ఆ న్యూస్ ప్రచారం చేసినవాళ్లు ఇప్పుడు మా అమ్మను తీసుకురాగలరా.. ? ఏడాదిన్నరగా మానసిక క్షోభను అనుభవిస్తున్నాను.. అంటూ హేమ కంటనీరు పెట్టుకుంది.